

నిజరూపంలో అప్పన్న దర్శనం

దర్శించి పులకించిన భక్తజనం



- సంప్రదాయబద్ధంగా చందనోత్సవం
- అనువంశిక ధర్మకర్త కుటుంబీకులకు తొలి దర్శనం
- తెల్లవారుజామున 2.30 గంటల నుంచి సామాన్య భక్తులకు అనుమతి
- వేలాది మంది రాక
- ఉత్సవం అనంతరం సహస్ర ఘటాభిషేకం

సింహాచలం, మే 10:

సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవం శుక్రవారం సంప్రదాయబద్ధంగా జరిగింది. భక్తులు స్వామి వారి నిజరూపాన్ని దర్శించి తరించారు. ఉత్సవంలో భాగంగా గురువారం అర్ధరాత్రి 12.45 గంటలకు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. పాంచరాత్రాగమ శాస్త్రా సంప్రదాయానుసారం విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనములు, రుత్విగ్వరణములు, పంచకలశావాహనం చేశారు. స్వామి వారికి మంత్రపూర్వకంగా కళావిసర్జనం చేసి, కలశంలో నిక్షిప్తం ... మిగతా 6వ పేజీలో



చందనోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు, చందనం సమర్పిస్తున్న ఆలయ అనువంశిక ధర్మకర్త, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు దంపతులు



అప్పన్న దర్శనం కోసం క్యూలో వేచివున్న భక్తులు

అప్పు కోసం ప్రభుత్వ భూములు, భవనాలు బ్యాంకులో కుదవబెట్టిన వైసీపీ ప్రభుత్వం

అన్నొచ్చాడు... తనఖా పెట్టాడు!



- జాబితాలో తహసీల్దార్ కార్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల భవనం, రైతుబజార్లు, పోలీస్ క్వార్టర్లు, గెస్ట్‌హౌస్‌లు
- 'రాజీవ్ స్వగృహ' ప్రాజెక్టుకు కేటాయించిన స్థలం కూడా అమ్మేశారు
- లులూ మాల్ నిర్మించతలపెట్టిన భూములు కూడా అమ్మకానికి యత్నం
- రుషికొండపై క్యాంపు కార్యాలయం నిర్మించుకోవడం మినహా ఈ ఐదేళ్లలో నగరానికి ఒరగబెట్టిందేమీ లేదు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"విశాఖపట్నం ఇప్పటికే అభివృద్ధి చెందిన నగరం. కాస్త మెరుగులు దిద్దితే చాలు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలతో పోటీ పడే నగరంగా మార్చుకోవచ్చు." అని కబుర్లు చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి...ఈ ఐదేళ్లలో ఎటువంటి అదనపు హంగులు జత చేయలేదు. పైగా ఇక్కడి ప్రభుత్వ భూములు, భవనాలను అప్పుల కోసం మూడేళ్ల క్రితం తాకట్టు పెట్టేశారు. విశాఖ పరువును బంగాళాఖాతంలో కలిపేశారు. నగరంలో ప్రముఖ ప్రాంతాలుగా గుర్తింపు పొంది, ఎంతోమంది జీవితాలను తీర్చిదిద్దిన సంస్థల భూములు, భవనాలను బ్యాంకుల్లో కుదవ పెట్టారు. కేవలం రూ1,600 కోట్ల కోసం విశాఖపట్నం పేరును బజారున పడేశారు.

విశాఖపట్నంలో పరిపాలనా రాజధాని అంటే.. ఉత్తరాంధ్ర ప్రజలు కొందరు ఎగిరి గంతేశారు. అభివృద్ధి పరుగు పెడుతుందనుకున్నారు. కానీ అందుకు విరుద్ధంగా జరిగింది. జగన్ అండ్ కో విశాఖను బంగారు బాతుగా భావించింది. విలువైన ప్రైవేటు ఆస్తులు, ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా లాగేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక అవసరాల పేరుతో విశాఖపట్నంలో విలువైన భూములను అమ్మకానికి పెట్టారు. విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)కు కొన్ని భూములు బదలాయించి వేలానికి పెట్టారు. ఇతర జిల్లాల్లో ఎక్కడా ఇలా చేయలేదు. విశాఖపట్నంపైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. ప్రభుత్వ అతిథిగృహం(సర్క్యూట్ హౌస్), పాలిటెక్నిక్ కాలేజీ, ఐటీఐ కాలేజీ, బక్కన్నపాలెం వికలాంగుల శిక్షణ సంస్థ, గోపాలపట్నం రైతుబజారు, మహారాణిపేట, విశాఖ అర్బన్ తహసీల్దార్ కార్యాలయాలు, చినగదిలిలో డెయిరీ ఫారమ్, జీవీఎంసీకి చెందిన ఎకార్డ్ యూనివర్సిటీ... ఇలా 16 రకాల ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టి బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నారు. ఇందు కోసం మొత్తం 214.31 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్‌డీసీ)కు రాత్రికి రాత్రి బదలాయించారు. వీటి విలువ రూ.5 వేల కోట్లపైనే ఉంటుంది.

ఏపీ బిల్డ్ మిషన్ పేరుతో తనఖా పెట్టిన ప్రభుత్వ ఆస్తుల జాబితాలో తరువాత ఒకదాని తరువాత మరొకటిగా చాలా చేరాయి. జగదాంబ ... మిగతా 6వ పేజీలో



సంస్థ పేరు	విస్తీర్ణం	మార్కెట్ విలువ
పాలిటెక్నిక్ కాలేజీ, కప్పరాడ	23.58 ఎకరాలు	రూ.674 కోట్లు
ప్రభుత్వ ఐటీఐ కాలేజీ	17.33 ఎకరాలు	రూ.495 కోట్లు
ప్రభుత్వ అతిథిగృహం	5.53 ఎకరాలు	రూ.100 కోట్లు
రైతుబజారు, గోపాలపట్నం	2.16 ఎకరాలు	రూ.25 కోట్లు
సీతమ్మధార తహసీల్దార్ ఆఫీసు	1.00 ఎకరాలు	రూ.300 కోట్లు
డెయిరీ ఫారం, చినగదిలి	30 ఎకరాలు	రూ.450 కోట్లు
టీసీపీసీ, బక్కన్నపాలెం	10 ఎకరాలు	రూ. 200 కోట్లు
సెరీకల్చర్, బక్కన్నపాలెం	4 ఎకరాలు	రూ.80 కోట్లు
ఈఈ బంగ్లా, కిర్లంపూడి	4 ఎకరాలు	రూ.120 కోట్లు
పోలీస్ క్వార్టర్లు, కిర్లంపూడి	8.5 ఎకరాలు	రూ.250 కోట్లు



బక్కన్నపాలెం వికలాంగుల శిక్షణ సంస్థ



గోపాలపట్నం రైతుబజారు



బక్కన్నపాలెం సెరీకల్చర్



నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం రాష్ట్ర స్థాయి ముస్లిం మత పెద్దలు, ఇతర ప్రతినిధులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు. చిత్రంలో కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఉన్నారు.

ఈ మూడు రోజులే కీలకం

- ఏమాత్రం ఏమరుపాటు వద్దు
- పోలింగ్ పూర్తయ్యేంత వరకూ అప్రమత్తంగా ఉండండి
- అన్నివర్గాల వారు పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా చూసుకోండి
- కూటమి అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సూచన

విశాఖపట్నం, మే 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియ చివరి దశకు వచ్చిందని, పోలింగ్‌కు మరో మూడు రోజులు మాత్రమే సమయం మిగిలి ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కూటమి అభ్యర్థులకు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు సూచించారు. నగరంలో ప్రచారానికి విచ్చేసిన ఆయన గురువారం రాత్రి, శుక్రవారం ఉదయం పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో గల అభ్యర్థులతో ఇష్టాగోష్టిగా ... మిగతా 6వ పేజీలో

నేటితో ప్రచారానికి తెర

- నెల రోజులుగా హోరెత్తిన నగరం
- అగ్ర నేతల పర్యటనలు
- అభ్యర్థుల తరఫున కుటుంబ సభ్యులు, సినీతారల ప్రచారం

విశాఖపట్నం, మే 10 (ఆంధ్రజ్యోతి): మైకులు మూగబోనున్నాయి...వీధుల్లో కార్యకర్తల నినాదాలు నిలిచిపోనున్నాయి. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచుతూ, ఓట్లను అభ్యర్థిస్తూ సాగే ర్యాలీలకు ఫుల్‌స్టాప్ పడనుంది. మరో 12 గంటల్లో ఎక్కడికక్కడ నిశ్శబ్దం రాజ్యమేలనుంది. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటి నుంచీ ప్రారంభమైన రాజకీయ పార్టీల ప్రచార హోరుకు శనివారం సాయంత్రం ఆరు గంటలకు కళ్లెం పడనుంది.

ప్రధాన పార్టీల అభ్యర్థులు ర్యాలీలు, సమావేశాలు, సభలు, ఆత్మీయ కలయికలు, విందు భోజనాలతో ఇప్పటికే ప్రచారాన్ని హోరెత్తించారు. నిబంధనల మేరకు శనివారం సాయంత్రం ఆరు గంటల తరువాత ఎలాంటి ప్రచారం నిర్వహించేందుకు అవకాశం లేదు.

ప్రలోభాల వల...

ప్రచారం పరిసమాప్తమవడంతో ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్లను పలు విధాలుగా ప్రలోభపెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అనుచరులను ఇంటింటికీ పంపి తాయిలాలను ఎర వేసేందుకు యత్నిస్తున్నారని ... మిగతా 6వ పేజీలో



దక్షిణ నియోజకవర్గంలో శుక్రవారం ప్రచారం సందర్భంగా పాపను ఎత్తుకుని ముద్దు చేస్తున్న కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ భార్య తేజస్విని

ఎన్నికల కోసం 543 బస్సులు

- మెయిన్ 3వ పేజీలో

- ఆది, సోమవారాల్లో నగరంలో బస్సులు ఉండవు

కూటమికే మొగ్గు పబ్లిక్ పల్స్ - 8వ పేజీలో జన కేతనం

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.4

పాఠకుని పూర్తి పేరు : ....
డోరు నెంబరు : .... వీధి పేరు : ....
గ్రామం/పట్టణం : .... మండలం : ....
జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. భీమిలి				
2. విశాఖ తూర్పు				
3. విశాఖ పశ్చిమ				
4. విశాఖ ఉత్తరం				
5. విశాఖ దక్షిణం				
6. గాజువాక				
7. పెందుర్తి				
8. అనకాపల్లి				
9. యలమంచిలి				
10. పాయకరావుపేట				
11. నర్సీపట్నం				
12. చోడవరం				
13. మాడుగుల				
14. పాడేరు				
15. అరకు				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : పోర్టు హాస్పిటల్ ఎదురుగా, ఎన్.హెచ్.16, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016.


55వ వార్డులో నిర్వహించిన ప్రచారంలో విష్ణుకుమార్‌రాజు


మహిళలతో విష్ణుకుమార్‌రాజు కుమార్తె శ్యామలా దీపిక

భవిష్యత్తు ఆలోచించి ఓటు వేయండి

- వైసీపీ మళ్లీ వస్తే రాష్ట్రం సర్వ నాశనమే
- నార్త్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు

కంచరపాలెం, మే 10: ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించనున్న నేపథ్యంలో ప్రజలంతా వివేచనతో తమ ఓటు హక్కును వినియోగించాలని ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. జీవీఎంసీ 55వ వార్డు పరిధి గంగన్ననగర్, జోగారావునగర్, వివేకానందవీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతు గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైయిందని, రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఈసురోమంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం జాబ్‌క్యాలెండర్ ప్రకటిస్తామని మాట తప్పిందన్నారు. ఎన్నికల్లో వైసీపీకు ఓటు వేస్తే మీ పిల్లల భవిష్యత్తు నాశనం చేసినట్టేనని ఆయన హెచ్చరించారు. రౌడీయిజం, అరాచకాలు లేని ప్రశాంత నగరంగా విశాఖను చూడాలనుకుంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. టీడీపీ నాయకులు విష్ణుకుమార్‌రాజుకు నూకాలమ్మ తల్లి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోజా గోవిందరాజు, కణితి విజయలక్ష్మి, ఈతలపాక సుజాత, వెదుళ్ల పార్వతి పాల్గొన్నారు.

విష్ణుకుమార్‌రాజును గెలిపించాలి

సీతమ్మధార: ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజును, ఎంపీగా శ్రీభరత్ గెలుపునకు కృషి చేయాలని బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్ పిలుపునిచ్చారు. పలు ప్రాంతాల్లో ఆయన ప్రచారం సాగించారు. విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామల దీపిక సీతమ్మధార తదితర పలు ప్రాంతాల్లో పర్యటించారు. మహిళలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.


ప్రచారంలో భాగంగా 36వ వార్డులో ఆటో నడుపుతున్న వంశీకృష్ణ


సభలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని, అభ్యర్థి వంశీకృష్ణ

దగాకోరు వైసీపీని గద్దె దించాలి

- దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ

జగదాంబ కూడలి,మే 10: ఐదేళ్లుగా వంచిస్తున్న దగాకోరు వైసీపీ ప్రభుత్వాన్ని ఓటుతో గద్దెదించాలని దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం జీవీఎంసీ 37వ వార్డు పరిధిలోని బురుజుపేట, గాంధీపేట, కనకమహాలక్ష్మిగుడి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎన్నికల్లో తన గుర్తు గాజుగ్లాసు గుర్తుపై ఓటును వేసి గెలిపించాలని కోరారు. విశాఖనగరఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేందుకు వీలుగా టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు చెందిన సైకిల్ గుర్తుపైవేయాలన్నారు. ఎన్నికలకు సమయం సమీపిస్తున్నందున మాయ మాటలకు మోసపోవద్దని ప్రజలను అప్రమత్తం చేశారు. ఓటు హక్కును ప్రతీ ఒక్కరు తప్పని సరిగా వినియోగించుకుని రాష్ట్ర భవిష్యత్తుకు తోడ్పాడాలని కోరారు. మహిళలు, యువకుల్లో స్పందన చూస్తే.. దక్షిణంలో జనసేన పార్టీ గెలుపు ఖాయంగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. వంశీకృష్ణ 36వ వార్డులో ఆటో నడిపి ఆకట్టుకున్నారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. టీడీపీ శ్రేణులతోపాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తా..

డాబాగార్డెన్స్: పాతనగరంలో మత్స్యకారులు, మురికివాడల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం శ్రీకన్య థియేటర్‌నుంచి ఫిషింగ్ హార్బర్ వరకు కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి.అనంతరం నిర్వహించిన సభలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ వద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. మత్స్యకార నాయకుడు తాతాజీ, జనసేన నాయకుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు. శ్రీభరత్, ఆయన సతీమణి తేజస్విని, టీడీపీ జిల్లా నేత గండిబాబ్జీ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

చంద్రబాబు సీఎం కావడం చారిత్రక అవసరం

- ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

అక్కయ్యపాలెం, మే 1: రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. గ్రేటర్ 26, 43, 44 వార్డులకు సంబంధించిన బహిరంగ సభ అక్కయ్యపాలెంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తాము అధికారంలోకి వచ్చినవెంటనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తరం బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, వైసీపీ అరాచకాలపై ప్రశ్నించే వారిపై భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసం పరిపాటిగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీ, ఎన్నికల కోఆర్డినేటర్ మహ్మద్ నజీర్, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేశ్, కార్పొరేటర్ ముక్కా శ్రావణి, జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, వార్డుల అధ్యక్షులు ముక్కా కిశోర్‌కుమార్, బొడ్డేటి మోహన్, గౌరీశంకర్‌నాయుడు, జనసేన, బీజేపీ నాయకులు పరమేశ్, ఎన్.రఘునాథ్ పాల్గొన్నారు.

ముగిసిన వాల్తేరు డివిజనల్ స్పోర్ట్స్ మేళా



ముగింపులో పాల్గొన్న క్రీడాకారులు, రైల్వే అధికారులు

విశాఖపట్నం (స్పోర్ట్స్), మే 10: తూర్పుకోస్తారైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తేరు డివిజన్ నిర్వహించిన డివిజనల్ స్పోర్ట్స్ మేళా శుక్రవారం ముగిసింది. నెల రోజులుగా 13 క్రీడాంశాలలో జరిగిన టోర్నీలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మేళాలో సివిల్ ఇంజనీరిం గ్ శాఖ 42 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా ఎలక్ట్రికల్ ఆపరేషన్స్ విభాగం ద్వితీయ స్థానంలో నిలిచింది. ముగింపు కార్యక్రమానికి డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అం ద జేసి అభినందించారు. ఏడీఆర్ఎంలు సుధీర్‌కుమార్ గుప్తా, మనోజ్‌కుమార్ సాహు, స్పోర్ట్స్ ఆఫీసర్ ప్రవీణ్ భాటి, జాయింట్ స్పోర్ట్స్ ఆఫీసర్ అవినాష్ పాల్గొన్నారు.

'జాబు రావాలంటే.. బాబు రావాలి'



నినాదాలు చేస్తున్న ఏపీ నిరుద్యోగ జేఏసీ నాయకులు

సీతంపేట, మే 10: జాబు కావాలంటే మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రా వాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ అన్నారు. నగరంలో పెద్ద ఎత్తున నిరుద్యోగులతో ప్రదర్శన చేశారు. అన్ని జిల్లాల నిరుద్యోగులతో సంప్రదించి కూటమికి మద్దతు తెలిపినట్టు చెప్పారు. జాబు రావాలంటే బాబు రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.తిరుపతిరావు, తులసి, రూప, రాంబాబు, గోవింద్, బోరా ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాగ్‌కెనాన్‌లు అమర్చిన వాహనాలు ప్రారంభం

విశాఖపట్నం, మే 10: పరిశుభ్రతా ప్రమాణాలు పాటించడంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ ముందుంటుందని పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు పేర్కొన్నారు. పాగ్‌కెనాన్‌లు అమర్చిన రెండు వాహనాలను శుక్రవారం ఆయన పోర్టు పరిపాలనా భవనం ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్ ఏరియాలో పరిశుభ్రతకు ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. ఒక్కో వాహనానికి రూ. 46లక్షలు వెచ్చించామన్నారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం

- ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

మురళీనగర్, మే 10; జగన్ పాలనలో పేదలతో సహా ఉన్నతవర్గాలకూ సంక్షేమ ఫలాలు చేరాయని విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు అన్నారు. శుక్రవారం 51వవార్డులో లాన్సమ్ గ్రీన్ అపార్టుమెంట్ నివాసితులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించడంతోపాటు విశాఖను పరిపాలనా రాజధానిగా కావాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేయాలన్నారు. ఎమ్మెల్యే బరిలో ఉన్న తనకు అన్ని వర్గాలు ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటరు వి.ప్రసాద్, కార్పొరేటరు ఆర్.వెంకటరమణ, అనిల్‌కుమార్, అమర్, వెంకటరమణ ఉన్నారు.

పోర్టు స్టేడియం వద్ద ప్రచారం

అక్కయ్యపాలెం : నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న పోర్టు స్టేడియానికి వచ్చిన వాకర్స్‌ను వైసీపీ అభ్యర్థి కేకే రాజు శుక్రవారం సాయంత్రం కలిసి ప్రచారం నిర్వహించారు. నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సింగ్, దేముడు మాస్టారు పాల్గొన్నారు. గ్రేటర్ 26వ వార్డు చిన్నూరు మసీదు వీధిలో కేకే రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు బులుసు జగదీష్, బొడ్డేటి కిరణ్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు. రైల్వేన్యూకాలనీలోని మసీదు వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం పెద్దలను కలిసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, పరిశీలకుడు బాణాల శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ పాల్గొన్నారు.


ముస్లింలకు ప్రచార కరపత్రం అందిస్తున్న కేకే రాజు


సమావేశంలో మాట్లాడుతున్న కేకే రాజు

పలు సంఘాల మద్దతు

గ్రేటర్ 14వ వార్డు సింధూర ఫంక్షన్ హాల్లో విశాఖ కేంద్ర బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా కేకే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ, ఆనంద్ సింగ్, సుశీల తదితరులు పాల్గొన్నారు. కేకే రాజుకు విశాఖ మారుతి నాయీ బ్రాహ్మణ నాదస్వర డోలు కళాకారుల సంఘం సభ్యులు, సీరత్ కమిటీ సభ్యులు మద్దతు తెలిపారు. నక్కవానిపాలెంలోని అభయ దుర్గాదేవి వార్షిక మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అమ్మవారిని దర్శించుకున్నారు. వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ జీవీ రమణి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కి కంప్యూటర్, చైర్స్, బుక్స్ వితరణ


పాఠశాలకు సామ గ్రి అందిస్తున్న ఎస్‌బీఐ ఉద్యోగులు

సీతమ్మధార, మే 10: సీతమ్మధార పీఅండ్‌టీ కాలనీలోని జీవీఎంసీ ఎస్ఎంసీహెచ్ స్కూల్లో చదువుతున్న 45 మంది ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 లాంగ్ నోట్ బుక్స్‌చొప్పున, బుక్స్‌రాక్, కంప్యూటర్, 12 కుర్చీలను ఎస్‌బీఐ మహిళా ఉద్యోగులు అందచేశారు. ఎస్‌బీఐ హైదరాబాద్ జనరల్ మేనేజర్ , ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ మంజుశర్మ, విశాఖపట్నం ఎస్‌బీఐ లేడిస్ క్లబ్ ప్రెసిడెంట్ అన్నుమలి అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అందచేశారు. సేవా దృక్పథంలో పేద పిల్లలకు వీటిని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ జోనల్ ఆఫీస్ మహిళా సిబ్బంది, క్లబ్ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

15,993 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్

విశాఖపట్నం, మే 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా 15,993 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈనెల 5వతేదీన ప్రారంభమైన పోలింగ్ గురువారం వరకు సాగింది. ఎన్నికలవిధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఫారం 12(డీ) జారీతో వారికి ఓటుహక్కు కల్పించారు. అత్యధికంగా పెందుర్తిలో 2,895మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. తరువాత విశాఖ తూర్పులో 2,825, గాజువాకలో 2,443, భీమిలిలో 2,410, విశాఖ ఉత్తరలో 2, 381, పశ్చిమలో 1,566, దక్షిణలో 1,473మంది ఓటు వేశారు. విశాఖలో పనిచేసి ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న వారిలో 5,005మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు.

ఈ మూడు రోజులే కీలకం

... 5వ పేజీ తరువాయి

మాట్లాడారు. శనివారం సాయంత్రంతో ప్రచారం ముగియనున్నదని, తరువాత పోలింగ్ ముగిసేంత వరకూ ప్రతి నిమిషం ఎంతో కీలకమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఏమరుపాటుతో ఉండొద్దని హెచ్చరించారు. ప్రత్యర్థి వైసీపీ కుట్రలు, కుతంత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నియోజక వర్గాల్లో పార్టీ నాయకులను సమన్వయం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే సరిచేసుకోవాలని, ప్రతి ఒక్కరి సహాయం అవసరమని గుర్తించాలన్నారు. నగరంలో అన్నివర్గాల వారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా చూసుకోవాలన్నారు. నగరంలో ఓటింగ్ శాతం భారీగా పెరిగితే కూటమికి మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ వైసీపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లామని, నగరంలో కూటమికి అనుకూల వాతావరణం ఉందని వివరించారు. సమీక్షలో విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, గణబాబు, పల్లా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

- జై భారత్ పార్టీ నార్త్ అభ్యర్థి లక్ష్మీనారాయణ


ప్రచార ర్యాలీలో లక్ష్మీనారాయణ, నాయకులు

సీతమ్మధార, మే 10: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలపడేలా ప్రణాళిక రూపొందించినట్టు జై భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నార్త్ ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం అభిమానులు, కార్యకర్తలు, పార్టీ నాయకులతో కలిసి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎన్జీవో కాలనీ నుంచి మురళీనగర్, వుడా కాలనీ, మ్యారేట్ హోటల్, మర్రిపాలెం, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, మహారాణి పార్లర్, దొండపర్తి జంక్షన్, శంకరమ ఠం, సీతమ్మధార, సత్యం జంక్షన్, ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు, సీతమ్మధార మీ దుగా నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని పార్టీ కార్యాలయానికి చేరుకుంది. ఈ ర్యాలీలో సుమారు 600ల బైక్‌లు,20 కార్లతో యువకులంతా పాల్గొన్నారు. దారి పొడవునా మహిళలు ఆయనకు హారతులిచ్చి లక్ష్మీనారాయణకు జేజేలు పలికారు.

టార్చ్‌లైట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

అనంతరం ఆయన మాట్లాడుతూ టార్చ్‌లైట్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాని కోరారు. పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. తన మేనిఫెస్టోను అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా రూపొందించానన్నారు. ఒక్కసారి గెలిపించి చట్టసభకు పంపిస్తే తానేమిటో చూపిస్తానన్నారు. అభివృద్ధి చేస్తాస్తానన్నారు.

నేటి నుంచి ప్రచారం నిలిపివేయాలి: కలెక్టర్

విశాఖపట్నం, మే 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి రాజకీయ పార్టీలు ప్రచారాన్ని నిలిపివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సూచించారు. విశాఖ ఎంపీ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నుంచే సైలెంట్ పీరియడ్, 144 సెక్షన్ అమ ల్లోకి వస్తుందన్నారు. 72 గంటల కాలంలో పోలీసు బృందాలు, ఎంసీసీ బృందాలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని లాడ్జిలు, హోటళ్లు, కల్యాణమండపాలు, ఫంక్షన్‌హాళ్లు తనిఖీ చేస్తాయని గుర్తుచేశారు. అనుమానిత వ్యక్తులు, బయటి వ్యక్తులు ఉంటే చర్యలు తీసుకుంటారన్నారు.పోలింగ్ ఏజెంట్ల వి వరాలను నిర్ణీత సమయంలోగా పీవో కు అందించాలని సూచించారు. ఒపీనియన్ పోల్స్ కండక్ట్ చేయడానికి వీలు లేదన్నారు. పోలింగ్ రోజు కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఇతర వ్యక్తులు ఉండరాదన్నారు. 200 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలకు చెందిన వారు బూత్ పెట్టుకోవచ్చని, అందులో ఒకరికి మించి ఉండరాదన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు వన్‌ప్లస్ టూ, స్వతంత్ర అభ్య ర్థులైతే వన్ ప్లస్‌వన్ చొప్పున వాహనాలను వినియోగించుకోవాలన్నారు. వంద మీటర్ల పరిధిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని, అందులో బీఎల్‌వో ఉండి సహకరిస్తారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అమిత్‌శర్మ మాట్లాడుతూ ఈ నెల 13న పండగ వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరగడానికి అందరూ సహకరించాలన్నారు.

నిజరూపంలో అప్పన్న దర్శనం

... 5వ పేజీ తరువాయి

చేశారు. అనంతరం ఆలయ అర్చకులు కళ్లకు గంతలు కట్టుకుని వెండి బొరిగెలతో స్వామి వారిపై పూతగా ఉండే చందనాన్ని తొలగించారు. ఆ తరువాత ప్రభాత ఆరాధనలు చేసి షోడశోపచారాలు సమర్పించి మంగళ నీరాజనాలు సమర్పించారు. అనంతరం అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం దేవాలయ అనువంశిక ధర్మకర్త, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు దంపతులు, తదితర పూసపాటి కుటుంబీకులకు తొలిదర్శనం తెల్లవారుజామున రెండు గంటలకు కల్పించారు. అంతరాలయంలో అశోక్‌గజపతిరాజు కుటుంబ సభ్యుల గోత్రనామాలతో పూజలు చేసి చందన కిరీటాన్ని శిరస్సున ఉంచారు. శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ వేదపండితులు ఆశీర్వదించగా, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి, ముఖ్య ఉత్సవ అధికారి కోడూరి రామచంద్రమోహన్ శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. పూసపాటి వంశీయుల దర్శనం అనంతరం వేకువజామున 2.30 గంటల నుంచి సామాన్య భక్తులకు దర్శనం కల్పించారు. చందనోత్సవాన్ని పురస్కరించుకుని అశోక్‌గజపతిరాజు దంపతులు, తితిదే తరఫున వేదపండితులు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవదాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కరికల్ వలవెన్ అప్పన్నస్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తుల దర్శనం అనంతరం రాత్రి తొమ్మిది గంటలకు సంప్రదాయ పరులైన శ్రీవైష్ణవస్వాములు గంగధార నుంచి తీసుకువచ్చిన పవిత్ర జలాలతో సహస్ర ఘటాభిషేకాన్ని చేయగా, శనివారం తెల్లవారుజామున సంప్రదాయానుసారంగా మూడు మణుగుల (125 కిలోల) చందనపు ముద్దను అప్పన్న స్వామిపై తొలివిడత పూతగా అర్చకులు సమర్పించారు. దీంతో చందనోత్సవం పరిసమాప్తమైంది. చందనోత్సవం సందర్భంగా దేవదాయ శాఖ చేసిన ఏర్పాట్ల పట్ల భక్తులు పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. అప్పన్న నిజరూపాన్ని సుమారు 90 వేల మంది దర్శించుకున్నట్టు అధికారులు చెబుతున్నారు.

అన్నొచ్చాడు... తనఖా పెట్టాడు!!

... 5వ పేజీ తరువాయి

సెంటర్ సమీపానున్న జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందిన 1.93 ఎకరాలు, ప్రహ్లాద కల్యాణ మండపం, విశాఖ వేలీ స్కూల్ సమీపానున్న ఈవీఎంల గోడౌన్ సెంటర్ (అర ఎకరా) ఉన్నాయి.

అమ్మకానికి మరికొన్ని

కొన్నింటిని బ్యాంకులు వద్ద తనఖా పెట్టగా, మరికొన్నింటిని అభివృద్ధి చేసి అమ్మడానికి టెండర్లు పిలిచారు. ఆ జాబితాలో బుల్లయ్యకాలేజీ ఎదురుగా ఉన్నా ప్రాంతీయ కంటి ఆస్పత్రి, డీఎంహెచ్ఓ కార్యాలయం, కుటుంబ సంక్షేమ, శిక్షణ కార్యాయం తదితరాలు ఉన్నాయి. అలాగే మరో ఏడు భూములను ఉన్నఫళంగా విక్రయిస్తామని పలు దఫాలు ప్రకటనలు ఇచ్చారు. చినగదిలి, అగనంపూడి, ఫకీర్‌తకియా, సీతమ్మధార ప్రాంతాల్లోని, రెవెన్యూ, హోం, ఏపీఐఐసీ శాఖలకు చెందిన భూములు వేలానికి పెట్టారు. కొందరు వాటిపై న్యాయస్థానాలను ఆశ్రయించడంతో ఆ ప్రక్రియ తాత్కాలికంగా ఆగింది.

తండ్రి ఆశయం కాల రాశారు

రాజశేఖర్‌రెడ్డి హయాంలో 'రాజీవ్ స్వగృహ' అనే పథకం పెట్టి ఎండాడలో మధ్య తరగతి ప్రజల కోసం ఫ్లాట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికోసం 70 ఎకరాలు కేటాయించారు. వేలాది మంది దరఖాస్తు చేసుకుంటే..చివరకు వందల్లోకి వచ్చారు. చాలామంది డబ్బులు చెల్లించారు. ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. తండ్రి వారసుడిగా ఆ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి మధ్య తరగతి ప్రజలకు అందించాల్సి ఉండగా, దానిని ప్లాట్లుగా విభజించి అమ్మి సొమ్ము చేసుకున్నారు.

లూలూ భూమి కూడా అమ్మకానికి...

బీచ్ రోడ్డులో ఏపీఐఐసీకి చెందిన 13 ఎకరాల విస్తీర్ణంలో లులూ మాల్ నిర్మాణానికి చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు ఎంఓయూ చేసుకున్నారు. వైసీపీ అధికారంలో రాగానే వారిని తరిమి కొట్టారు. ఆ భూములను అభివృద్ధి చేయలేదు. లీజుకు ఇవ్వలేదు. కానీ అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నారు. సుమారుగా రూ.2 వేల కోట్ల విలువైన ఆ భూములను కొనడానికి ఆసక్తి ఉన్నవారిని ఆహ్వానించారు. అంత మొత్తం పెట్టడానికి ఎవరూ రాకపోతే...అభివృద్ధి చేసి వాటా ఇవ్వాలంటూ మరో ప్రకటన చేశారు. ఏదో ఒకటి చేసి దాని ద్వారా సొమ్ములు రాబట్టుకోవాలని చూస్తున్నారని గ్రహించిన కొందరు కోర్టును ఆశ్రయించడంతో ఆ ప్రక్రియ కూడా తాత్కాలికంగా ఆగింది.

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖను బజారులో పెట్టి అమ్మి సొమ్ము చేసుకోవడమే తప్ప ఇక్కడి ప్రజలకు ఉపయోగపడేదేమీ చేయలేదు. తన కోసం మాత్రం రూ.450 కోట్లతో రుషికొండపై క్యాంపు కార్యాలయం నిర్మించుకున్నారు. అంతకు మించి అదనపు హంగులు ఏమీ సమకూర్చలేదు.

నేటితో ప్రచారానికి తెర

... 5వ పేజీ తరువాయి

సమాచారం. ఈసారి సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నెలరోజులకు నోటిఫికేషన్ జారీఅయింది. అంతకుముందు..ఆ తరువాత ప్రధాన పార్టీ అభ్యర్థులు ఖరారయ్యారు. దీంతో ముందుగా ప్రకటించిన అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఆ తరువాత నామినేషన్లు దాఖలు చేసినప్పటి నుంచి అభ్యర్థులంతా ప్రచారాన్ని ఉధృతం చేశారు. నామినేషన్ల దాఖలు సమయంలో భారీ ర్యాలీలు నిర్వహించి, బల ప్రదర్శన చేశారు.

జిల్లాలో ఒక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. టీడీపీ తరఫున విశాఖ పార్లమెంటుకు ఎం.శ్రీభరత్, వైసీపీ నుంచి బొత్స ఝాన్సీ బరిలో ఉన్నారు. అభ్యర్థుల తరఫున ముఖ్యమంత్రి జగన్, కూటమి నుంచి విపక్షనేత చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జిల్లాలో పర్యటించి ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. మరికొందరు సినీతారలు నగరంలో ప్రచారం చేశారు. ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల తరఫున వారి కుటుంబసభ్యులు, బంధువులు ఊరువాడా చుట్టేసి ఓటర్లను కలుసుకున్నారు. సామాజిక సంఘాలు, ఉద్యోగసంఘాలు, వైద్యులు, లాయర్లు, కాలనీ సంక్షేమ సంఘాలను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. డిజిటల్ స్క్రీన్లు, లౌడ్ స్పీకర్లతో ప్రచారం ఉధృతంగా సాగింది.సామాజిక మాధ్యమాల ద్వారా ఓటర్లకు మరింత దగ్గరయ్యేందుకు కృషిచేశారు. కొందరు అభ్యర్థులు పార్టీలతోపాటు సొంత మేనిఫెస్టోలు విడుదల చేశారు.ప్రచారానికి తెరపడనుండడంతో ఈనెల 13న జరగనున్న పోలింగ్‌కు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఆచార్య జర్ర అప్పారావుకు సాహిత్య సేవా పురస్కారం

విశాఖపట్నం, మే 10: ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్ట్ ప్రతి ఏటా ఇస్తున్న సాహిత్య సేవాపురస్కారానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావు ఎంపికయ్యారు. ఈమేరకు ట్రస్ట్ చైర్మన్ ఆచార్య కేఎస్ చలం, కార్యదర్శి ఉప్పల అప్పారావు ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 18న పౌరగ్రంథాలయంలో ఆచార్య చందుసుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్ట్ నిర్వహించే సభలో పురస్కారాన్ని ప్రదానం చేస్తారు.

గాజువాకను మోడల్‌గా తీర్చిదిద్దుతా..

గాజువాక, మే 10:

పార్టీలకు అతీతంగా నిస్వార్థంగా సేవలందించి గాజువాకను రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గాజువాక నియోజకవర్గం కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 2014లో ఇక్కడ టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించిన ఆయన తాజా ఎన్నికల్లో మరోసారి రంగంలోకి దిగారు. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, అన్నివర్గాలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచు కుని సమస్యలకు పరిష్కారం చూపుతూ మంచి పేరు తెచ్చుకున్న పల్లా రానున్న ఐదేళ్లలో చేయనున్న అభివృద్ధి, సంక్షేమం, తదితర అంశాలపై 'ఆంధ్రజ్యోతి'తో ముచ్చటించారు.

ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడే ఆమరణ దీక్ష చేశా

నిస్వార్థంగా సేవలందించడమే ధ్యేయం





[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

- పారిశ్రామిక కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు
- ఉక్కు, గంగవరం పోర్టు నిర్వాసితులకు ఉపాధి కల్పిస్తా
- మత్స్యకారులకు బ్రేక్ వాటర్ జెట్టీ నిర్మాణానికి కృషి
- అర్హులందరికీ హౌస్ కమిటీ పట్టాల మంజూరుకు చర్యలు
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలానికి కార్మిక నాయకుడిగా, గాజువాక సర్పంచ్‌గా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంతో సన్నిహిత సంబంధాలుండడంతో పల్లా కుటుంబానికి పేరు ప్రఖ్యాతులున్నాయి. తండ్రి నుంచి రాజకీయ వారసత్వం అందిపుచ్చుకుని 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎంపీగా పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెంది, 2014లో తెలుగుదేశం పార్టీ నుంచి గాజువాక ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అప్పటికే ఈ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశారు. నిత్యం ప్రజల్లో ఉండడంతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి.

ప్రాణం పోయినా ఉక్కును కాపాడతా

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయానికి నిరసనగా వారం రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఉద్యమనికి ఊపి రి పోశాను. ప్రాణాలకు తెగించి పోరాటాన్ని ముందుకు సాగించాను. ఇదేస్ఫూర్తితో ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాను. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సహకారం, విశాఖ, అనకాప ల్లి ఎంపీల ప్రోత్సాహంతో ప్లాంట్ పరిరక్షణకు కృషి చేస్తాను. నిర్వాసితులందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటాను. గంగవరం పోర్టు, ఫార్మాసిటీ, ఇతర కర్మాగారాల మూలంగా పారిశ్రామిక ప్రాంత ప్రజలు తీవ్ర కాలుష్య సమస్యను ఎదుర్కొంటున్నారు. పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి ఆధునిక పద్ధతిలో కాలుష్యాన్ని నివారించేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టిసారిస్తాను.

ఎమ్మెల్యేగా ప్రజలకందించిన సేవలివీ...

● 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత గాజువాక ప్రజల హౌస్ కమిటీ సమస్య పరిష్కరించి నివాసితులకు 301 జీవో ప్రకారం 7,800 మందికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు అందించాం. ● వాహనదారులపై భారం మోపుతున్న అగనంపూడి టోల్ గేట్‌ను మూయించాం. ● స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల ఆర్ కార్డుల బదిలీ కోసం జీవో తీసుకొచ్చి, భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్ చేయించాం. ● స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు వివిధ పోస్టుల్లో 50 శాతం రిజర్వేషన్ దక్కేలా చేశాం. కనీస విద్యార్హత ఐటీఐ కొనసాగేలా ఉత్తర్వులు ఇప్పించాం. ● ఎమ్మెల్యేగా ఐదేళ్లలో రూ.9 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చేశాం. ● నిర్వాసితులకు గంగవరం పోర్టులో ఉద్యోగాలిచ్చేలా చర్యలు చేపట్టాం. ● కొండవాలు ప్రాంత ప్రజలకు తాగునీరు, 388, 296 జీవోల ద్వారా ఇంటి పట్టాలను ఇప్పించాం. ● హుద్‌హుద్ సమయంలో స్టీల్‌ప్లాంట్‌కు 24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా చేశాం. ● కాలనీల్లో పార్కులు, రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నాం. ● ప్రధానగెడ్డల నుంచి వర్షం నీరు బయటకు పోకుండా రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టాం.

భవిష్యత్తు ప్రణాళికలివీ...

● గాజువాకలో ఫ్లైఓవర్ల నిర్మాణంతో పాటు బృహత్తర ప్రణాళికతో సాగుతాను. ● డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తా ● స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి, యువత ఉపాధికి చర్యలు తీసుకుంటాను.● స్టీల్‌ప్లాంట్, గంగవరం పోర్టు నిర్వాసితులకు న్యాయం చేస్తాను.● గంగవరం మత్స్యకారులకు బ్రేకింగ్ వాటర్ జెట్టీ నిర్మిస్తాం. ● గాజువాక హౌస్ కమిటీ పరిధిలో పట్టాలు మంజూరు చేయిస్తాను. ● రోడ్లు, డ్రైనేజీలపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తాను. ట్రాఫిక్ సమస్యను సరిదిద్దడంతో పాటు రోడ్ల అనుసంధానానికి కృషి చేస్తాను. ● మార్కెట్లన్నింటినీ ఆధునికీకరించేలా చూస్తాం. ● ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తా. ● పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులకు సహకరిస్తా. ● గాజువాకలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి. ● ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరందేలా బృహత్తర ప్రణాళిక సిద్ధం చేస్తాను.



పాత కరాసలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న గణబాబు

అధికారం కూటమి ప్రభుత్వానిదే..

టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, 'పశ్చిమ' అభ్యర్థి పి.గణబాబు

మల్కాపురం, మే 10: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలంతా కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పి.గణబాబు అన్నారు. శుక్రవారం శ్రీహరిపురంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ పాలన అంతా మోసపూరితమైనదని విమర్శించారు. ప్రజల ఆస్తులకు నష్టం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తుందన్నారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు విశ్వనాథుల దినకర్, నక్కా లక్ష్మణరావు, రామ్మోహన్‌నాయుడు, పి.భాస్కరరావు, పొట్టిమూర్తి, అనిల్, వంశీకిశోర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమిని గెలిపించాలి

ఎన్.ఎ.డి. జంక్షన్: రాష్ట్రంతో పాటు ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి గణబాబు కోరారు. 52వ వార్డు పరిధి పాత కరాసలో జరిగిన ప్రజా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు తరలిపోవడమే కాకుండా అసాంఘిక డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వైసీపీకి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన వైసీపీ



బహిరంగ సభలో మాట్లాడుతున్న గణబాబు

గోపాలపట్నం: వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ఏపీ మళ్లీ అభివృద్ధి బాటలో పరుగులు పెట్టాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి గణబాబు అన్నారు. స్థానిక బంక్ కూడలిలో శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో నిత్యావసర ధరలతో పాటు ఇసుక, పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపిందన్నారు. సంక్షేమం పేరుతో వైసీపీ సర్కారు ప్రజలను దోచుకుందని, రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జాడే లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు, మహిళలకు, నిరుద్యోగులకు, వృద్ధులకు మేలు జరిగేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌తో పాటు కూటమి మేనిఫెస్టోలోని అన్ని పథకాలు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్‌ను గెలిపించాలని గణబాబు కోరారు. జనసేన నాయకురాలు అంగ దుర్గాప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ఏర్పడిన కూటమిని గెలిపించి, వైసీపీ అరాచక పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించాలని నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాసభలో మాట్లాడుతున్న శ్రీభరత్

పంచగ్రామాల సమస్యను పరిష్కరిస్తాం

టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్

ఎన్.ఎ.డిజంక్షన్, మే 10: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచగ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న దేవస్థానం భూ సమస్యను పరిష్కరించంతో పాటు వంద గజాలలోపు వారికి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ పేర్కొన్నారు. 90వ వార్డు పరిధిలోని సుసర్లకాలనీలో నిర్వహించిన ప్రజాసభలో ఆయన మట్లాడుతూ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవం తేవడం కేవలం చంద్రబాబుకే సాధ్యమన్నారు. అందువల్ల ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఇక్కడి కొండవాలు ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి పి.గణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పునకు నాంది పలికి రాష్ట్రంలో ప్రజలందరి భవిష్యత్తును బంగారుబాట పట్టించేందుకు చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ, నాయకులు ఎం.వాసుదేవరావు, వై.తిరుమలరావు, ఎలమంచిలి ప్రసాద్, అంగ దుర్గాప్రశాంతి, డాడి వెంకట పురుషోత్తమ్, వలిరెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు గెలిపిస్తారనే నమ్మకం ఉంది

వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్





కుమారి కల్యాణ మంపడంలో ఆడారి ఆనంద్‌కుమార్, గొలగాని హరి వెంకటకుమారిలను సత్కరించిన యాదవ సంఘ ప్రతినిధులు.. పక్కన ఏకేసీ కాలనీలో జరిగి బహిరంగ సభలో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

గోపాలపట్నం, మే 10: సార్వత్రిక ఎన్నికల్లో 'పశ్చిమ' ప్రజలు తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తారనే నమ్మకం ఉందని వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. స్థానిక కుమారి కల్యాణ మంపడంలో యాదవ సంఘ సభ్యులతో ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు సొంత నిధులతో సేవా కార్యక్రమాలను చేపడుతున్నానన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే 'పశ్చిమ'ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలకు వైసీపీ పాలనలో ఎంతో మేలు జరిగిందన్నారు. అందువల్ల ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీరాణిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం యాదవ సంఘ ప్రతినిధులు ఆనంద్‌కుమార్‌తో పాటు హరి వెంకటకుమారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, పశ్చిమ పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి, అధిక సంఖ్యలో యాదవ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ సమస్యను పరిష్కరిస్తా..

మల్కాపురం: తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే దీర్ఘాకాలికంగా ఉన్న ఇళ్ల నిర్మాణ సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని, అందరికీ గృహలను అందిస్తామని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. 40వ వార్డు పరిధి ఏకేసీ కాలనీలో శుక్రవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైసీపీ సర్కారు మళ్లీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే గణబాబు ఈ ఐదేళ్లు ప్రజలకు కనిపించకుండా తిరిగి ఇప్పుడు ఎన్నికల పుణ్యమాని ఓట్లు అభ్యర్థిస్తున్నారని, దీనిని అందరూ గమనించి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీరాణిని గెలిపించవలసిందిగా ఆనంద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను వేదికపై నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కలిదిండి బద్రీనాథ్, మహేశ్, గల్లా శ్రీనివాస్, వర్మ, పి.రవి, భోగవిల్లి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



పాపయ్యరాజుపాలెంలో పంచకర్లకు హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు



ప్రచార సమావేశంలో మాట్లాడుతున్న పంచకర్ల రమేశ్‌బాబు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, మే 10: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పెందుర్తిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తానని జనసేన పార్టీ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. శనివారం ఆయన పాపయ్యరాజుపాలెంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు పూలమాలలు వేసి హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం పంచకర్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచగ్రామాల భూ సమస్య, తాడి తరలింపు, తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పెందుర్తిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కూటమి మేనిఫెస్టోను చూసిన పలువురు వైసీపీ నాయకులు ముందుగానే తమ ఓటమిని ఒప్పుకున్నారన్నారు. వైసీపీకి ఇక కాలం చెల్లిందని, అరాచక జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమికి ప్రజలు పట్టం కడితే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతుందన్నారు. ఎమ్మెల్యేగా తనను, బీజేపీ అనకాపల్లి ఎంపీగా సీఎం రమేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలకు పంచకర్ల విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా తను గెలిపిస్తే ఆరు నెలల్లో స్థానిక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సేనాపతి వసంత శంకరరావు మాజీ జెడ్పీటీసీ రెడ్డి నారాయణరావు, నాయకులు రోమాల శ్రీను, రోమాల సన్ని, కంచిపాటి మధు, తదితరులు పాల్గొన్నారు.

93, 98 వార్డుల్లో విస్తృత ప్రచారం

వేపగుంట: జీవీఎంసీ 93, 98 వార్డుల పరిధిలో జనసేన పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు ఉదయం నుంచి సాయంత్రం వరకు విస్తృతంగా పర్యటించారు. ముందుగా సాయిమాధవ నగర్, చాకలిగెడ్డ, దుర్గానగర్ ప్రాంతాల్లో ర్యాలీలు చేపట్టారు. సాయంత్రం విరాటన్‌నగర్, ప్రహ్లాదపురం, శ్రీనివాసనగర్, గణేశ్ కాలనీ, గోపీజనవల్లభనగర్ పరిసరాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు కూటమి మేనిఫెస్టోలోని అన్ని అంశాలు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తికన్నా, నాయకులు ఆదిబాబు, బంటు సురేశ్, మామిడి దుర్గాప్రసాద్, గిరి, పైడిరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పీఎం మోదీ పథకాల వల్లే మహిళల అభివృద్ధి

బీజేపీ మహిళా జాతీయ మోర్చా అధ్యక్షురాలు వసంతి శ్రీనివాస్

వేపగుంట, మే 10: గత దశాబ్ద కాలంలోనే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు పీఎం మోదీ ప్రవేశపెట్టిన పథకాలే కారణమని బీజేపీ మహిళా జాతీయ మోర్చా అధ్యక్షురాలు, కోయంబత్తూరు ఎమ్మెల్యే వసంతి శ్రీనివాస్ అన్నారు. నాయుడుతోటలోని లక్ష్మీ కల్యాణ మండపంలో బీజేపీ అనకాపల్లి మహిళా మోర్చా ఆధ్వర్యంలో కూటమి పార్టీ మహిళా కార్యకర్తల సమావేశం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక సహజ వనరులున్నా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా గాలికొదిలేసి, పథకాల పేరిట ఒక్కో కుటుంబానికి ఎంతో కొంత నగదు అందజేసి మహిళలంతా వైసీపీకే ఓట్లు వేస్తారని సీఎం జగన్ భావిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో మోదీ అధికారంలోకి రావటం తథ్యమ న్నారు. తాత్కాలిక తాయిలాలకు తిలోదకాలిచ్చి మహిళల అభివృద్ధి కోసం కృషి చేసే బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం.రమేశ్‌ను, జనసేన పెందుర్తి అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలాకిశోర్, ఉపాధ్యక్షురాలు రోషిణి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సుహాసిని ఆనంద్, జోనల్ ఇన్‌చార్జి కె.పద్మ, జిల్లా అధ్యక్షురాలు సుజాత, సంతోషి, ఎస్.జ్యోతి, రాపర్తి కన్నా శైలజ, తదితరులు పాల్గొన్నారు.



కూటమి మహిళా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వసంతి శ్రీనివాస్

వేతన సవరణ చేయాలని వినతి

ఉక్కుటౌన్‌షిప్, మే 10: స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు నూతన వేతన సవరణ చేయాలని ఉక్కు ఉన్నతాధికారులకు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నూతన వేతనాల కోసం ఏడేళ్లగా ఎదురుచూస్తున్నామని, ఎన్‌జేసీఎస్‌లో వేతన సవరణ జరిగినప్పటికీ స్టీల్‌ప్లాంట్‌లో అమలు కాలేదన్నారు. కార్మికులకు వేతన సవరణ కాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు సింహాద్రి, శ్రీనివాసరావు, అప్పారావు, తదితరులుఉన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

అగనంపూడి, మే 10: కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ అగనంపూడి పరిసర ప్రాంతాల్లో 79వ వార్డు వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. శనివాడ వేపచెట్టు జంక్షన్‌తో పాటు స్థానికంగా ఉన్న అపార్ట్‌మెంట్లకు వెళ్లి కూటమి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వైసీపీ అరాచక పాలనకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు గొల్లవిల్లి వెంకటరావు, కె.జగదీశ్, సత్యారావు, ఎస్.సింహాచలం, బుల్లెట్ రాజు, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు గోపీజనవల్లభస్వామి ఆలయ వార్షికోత్సవం

వేపగుంట, మే 10: ఇక్కడి భరత్‌నగర్ సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహనగర్‌లో ఉన్న గోపీజనవల్లభస్వామి ఆలయ పన్నెండో వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటలకు స్వామివారికి క్షీరాభిషేకం చేస్తామన్నారు.



రాజులపాలెంలో ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు, తదితరులు

చంద్రబాబు సీఎం కాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, మే 10: భూ కుంభకోణాలకు పాల్పడేందుకే వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకువచ్చిందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే దీనిని రద్దు చేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. నవరత్నాల పేరుతో సామాన్య ప్రజలను నట్టేట ముంచి ఐదేళ్లపాటు నయవంచక పాలన సాగించిన సీఎం జగన్‌ను ఓటు అనే బ్రహ్మాస్త్రంతో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. 87వ వార్డు పరిధి రాజులపాలెంలో శుక్రవారం ఆయన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఈ ఎన్నికల సమరంలో ధర్మ మార్గంలో పయనించే కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఓటర్లపై ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు ఉక్కు యాజమాన్యంతో పోరాడతానని, ఉక్కు పరిరక్షణే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఎమెల్యేగా తనను, ఎంపీగా ఎం.శ్రీభరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గొర్లె వెంకునాయుడు, విజయరామరాజు, రాజన్ రాజు, వి.రాంబాబు, అప్పారావు, ఎస్.కనకరాజు, కాదా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డులలో..



88వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు, తదితరులు

జీవీఎంసీ 88వ వార్డు దువ్వాడ సెక్టార్-1, తలారివానిపాలెంలలో కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా, మన ఇళ్లు, భూములు మరొకరి సొంతం కాకుండా ఉండాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలన్నా చంద్రబాబును సీఎంను చేయాల్సిన ప్రజలందరిపై ఉందన్నారు. 71వ వార్డు పరిధి ఆటోనగర్, తోకాడలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో, 70వ వార్డు చట్టివానిపాలెం, ఎల్‌వీ నగర్‌లలో టీడీపీ వార్డు ఇన్‌చార్జి చట్టి గోపి, వార్డు అధ్యక్షుడు కేవీఎస్ శంకరరావుల ఆధ్వర్యంలో, 86వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార ర్యాలీలలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఒకసారి తప్పుచేసి ఐదేళ్లపాటు ఇబ్బం దులు పడిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులు గొలగాని సన్యాసిరావు, యు.శ్రీనివాసరావు, సత్తిబాబు, బొడ్డేడ రమణ, పీఎంఎల్ నాయుడు, సూరిశెట్టి రాజా, రోమాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

వేపగుంట, మే 10: చీమలాపల్లి సబ్ స్టేషన్ 33/11కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఈపీడీసీఎల్ వేపగుంట ఏఈ డీవీ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా చీమలాపల్లి, పోర్లుపాలెం, శేషాద్రినగర్, వేపగుంట, గంగిరెడ్డికాలనీ, జీవీఎంసీ జోనల్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

బీజేపీలో పలువురు చేరిక

ఉక్కుటౌన్‌షిప్, మే 10: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని ఆ పార్టీ 'గాజువాక' కన్వీనర్ కరణంరెడ్డి నరిసింగరావు అన్నారు. ఇక్కడి బీజేపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పలువురు ఆ పార్టీలో చేరగా, వారికి కండువాలు వేసి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర పథకాలను వైసీపీ ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేసిందన్నారు. దుర్మార్గ వైసీపీ పాలనకు అంతం పలికేందుకే రాష్ట్రంలో కూటమి ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్నది కూటమి ప్రభుత్వమేనని కరణంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.లోకేశ్, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, రాజాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
● **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
● **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
● **శబరి :** వెంకటేశ్వర.
● **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
● **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
● **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
● **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
● **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 24, వంకాయలు (తెలుపు) 24, వంకాయలు (నలుపు) 24, బెండకాయలు 32, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 46, బీరకాయలు 40, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 32, క్యాబేజీ 28, క్యారెట్ 30, దొండకాయలు 32, బంగాళదుంపలు 28, అరటికాయ (పెద్దది) 7, (చిన్నది) 5, మునక్కాడలు (కిలో) 65, అల్లం (పాతది) 110, బరబాటి 40, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 110, గోరుచిక్కుడు 34, దోసకాయలు 30, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్(పెన్సిల్) 46, ఆగాకర 52, పొటల్స్ 62, కీరదోస 32, క్యాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 48, చిలగడదుంపలు 28, కంద 64, దేముడు చిక్కుడు 54, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర(పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర(కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 70, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	133
ఫారం ధర	153
విత్ స్కిన్	276
స్కిన్‌లెస్	286

మరికొన్ని సిటీ వార్తలు పేజీ IIIలో..


55వ వార్డులో నిర్వహించిన ప్రచారంలో విష్ణుకుమార్‌రాజు


మహిళలతో విష్ణుకుమార్‌రాజు కుమార్తె శ్యామలా దీపిక

భవిష్యత్తు ఆలోచించి ఓటు వేయండి

» వైసీపీ మళ్లీ వస్తే రాష్ట్రం సర్వ నాశనమే
» నార్త్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు

కంచరపాలెం, మే 10: ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించనున్న నేపథ్యంలో ప్రజలంతా వివేచనతో తమ ఓటు హక్కును వినియోగించాలని ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణు కుమార్ రాజు పేర్కొన్నారు. జీవీఎంసీ 55వ వార్డు పరిధి గంగన్ననగర్, జోగారావునగర్, వివేకానందవీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతు గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైయిందని, రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఈసురోమంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం జాబ్‌క్యాలెండర్ ప్రకటిస్తామని మాట తప్పిందన్నారు. ఎన్నికల్లో వైసీపీకు ఓటు వేస్తే మీ పిల్లల భవిష్యత్తు నాశనం చేసినట్టేనని ఆయన హెచ్చరించారు. రౌడీయిజం, అరాచకాలు లేని ప్రశాంత నగరంగా విశాఖను చూడాలనుకుంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. టీడీపీ నాయకులు విష్ణుకుమార్‌రాజుకు నూకాలమ్మ తల్లి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోజా గోవిందరాజు, కణితి విజయలక్ష్మీ, ఈతలపాక సుజాత, వెదుళ్ల పార్వతి పాల్గొన్నారు.

విష్ణుకుమార్‌రాజును గెలిపించాలి

సీతమ్మధార: ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజును, ఎంపీగా శ్రీభరత్ గెలుపునకు కృషి చేయాలని బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్ పిలుపునిచ్చారు. పలు ప్రాంతాల్లో ఆయన ప్రచారం సాగించారు. విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామల దీపిక సీతమ్మధార తదితర పలు ప్రాంతాల్లో పర్యటించారు. మహిళలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.


ప్రచారంలో భాగంగా 36వ వార్డులో ఆటో నడుపుతున్న వంశీకృష్ణ


సభలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని, అభ్యర్థి వంశీకృష్ణ

దగాకోరు వైసీపీని గద్దె దించాలి

» దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ

జగదాంబ కూడలి,మే 10: ఐదేళ్లుగా వంచిస్తున్న దగాకోరు వైసీపీ ప్రభుత్వాన్ని ఓటుతో గద్దెదించాలని దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం జీవీఎంసీ 37వ వార్డు పరిధిలోని బురుజుపేట, గాంధీపేట, కనకమహాలక్ష్మిగుడి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎన్నికల్లో తన గుర్తు గాజుగ్లాసు గుర్తుపై ఓటును వేసి గెలిపించాలని కోరారు. విశాఖనగరఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేందుకు వీలుగా టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు చెందిన సైకిల్ గుర్తుపైవేయాలన్నారు. ఎన్నికలకు సమయం సమీపిస్తున్నందున మాయ మాటలకు మోసపోవద్దని ప్రజలను అప్రమత్తం చేశారు. ఓటు హక్కును ప్రతీ ఒక్కరు తప్పని సరిగా వినియోగించుకుని రాష్ట్ర భవిష్యత్తుకు తోడ్పాడాలని కోరారు. మహిళలు, యువకుల్లో స్పందన చూస్తే.. దక్షిణంలో జనసేన పార్టీ గెలుపు ఖాయంగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. వంశీకృష్ణ 36వ వార్డులో ఆటో నడిపి ఆకట్టుకున్నారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. టీడీపీ శ్రేణులతోపాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తా..

డాబాగార్డెన్స్: పాతనగరంలో మత్స్యకారులు, మురికివాడల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం శ్రీకన్య థియేటర్‌నుంచి ఫిషింగ్ హార్బర్ వరకు కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి.అనంతరం నిర్వహించిన సభలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ వద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. మత్స్యకార నాయకుడు తాతాజీ, జనసేన నాయకుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు. శ్రీభరత్, ఆయన సతీమణి తేజస్విని, టీడీపీ జిల్లా నేత గండిబాబ్జీ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

చంద్రబాబు సీఎం కావడం చారిత్రక అవసరం

» ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

అక్కయ్యపాలెం, మే 1: రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. గ్రేటర్ 26, 43, 44 వార్డులకు సంబంధించిన బహిరంగ సభ అక్కయ్యపాలెంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తాము అధికారంలోకి వచ్చినవెంటనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తరం బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, వైసీపీ అరాచకాలపై ప్రశ్నించే వారిపై భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసం పరిపాటిగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీ, ఎన్నికల కో ఆర్డినేటర్ మహ్మద్ నజీర్, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేష్, కార్పొరేటర్ ముక్కా శ్రావణి, జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, వార్డుల అధ్యక్షులు ముక్కా కిశోర్‌కుమార్, బొడ్డేటి మోహన్, గౌరీశంకర్‌నాయుడు, జనసేన, బీజేపీ నాయకులు పరమేశ్, ఎన్.రఘునాథ్ పాల్గొన్నారు.

ముగిసిన వాల్తేరు డివిజనల్ స్పోర్ట్స్ మేళా


ముగింపులో పాల్గొన్న క్రీడాకారులు, రైల్వే అధికారులు

విశాఖపట్నం (స్పోర్ట్సు), మే 10: తూర్పుకోస్తారైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ వాల్తేరు డివిజన్ నిర్వహించిన డివిజనల్ స్పోర్ట్సు మేళా శుక్రవారం ముగిసింది. నెల రోజులుగా 13 క్రీడాంశాలలో జరిగిన టోర్నీలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మేళాలో సివిల్ ఇంజనీరింగ్ శాఖ 42 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా ఎలక్ట్రికల్ ఆపరేషన్స్ విభాగం ద్వితీయ స్థానంలో నిలిచింది. ముగింపు కార్యక్రమానికి డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఏడీఆర్ఎంలు సుధీర్‌కుమార్ గుప్తా, మనోజ్‌కుమార్ సాహు, స్పోర్ట్సు ఆఫీసర్ ప్రవీణ్ భాటి, జాయింట్ స్పోర్ట్సు ఆఫీసర్ అవినాష్ పాల్గొన్నారు.

'జాబు రావాలంటే.. బాబు రావాలి'



నినాదాలు చేస్తున్న ఏపీ నిరుద్యోగ జేఏసీ నాయకులు

సీతంపేట, మే 10: జాబు కావాలంటే మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రావాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ అన్నారు. నగరంలో పెద్ద ఎత్తున నిరుద్యోగులతో ప్రదర్శన చేశారు. అన్ని జిల్లాల నిరుద్యోగులతో సంప్రదించి కూటమికి మద్దతు తెలిపినట్టు చెప్పారు. జాబు రావాలంటే బాబు రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.తిరుపతిరావు, తులసి, రూప, రాంబాబు, గోవింద్, బోరా ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాగ్‌కెనాన్‌లు అమర్చిన వాహనాలు ప్రారంభం

విశాఖపట్నం, మే 10: పరిశుభ్రతా ప్రమాణాలు పాటించడంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ ముందుంటుందని పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు పేర్కొన్నారు. పాగ్‌కెనాన్‌లు అమర్చిన రెండు వాహనాలను శుక్రవారం ఆయన పోర్టు పరిపాలనా భవనం ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్ ఏరియాలో పరిశుభ్రతకు ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. ఒక్కో వాహనానికి రూ. 46లక్షలు వెచ్చించామన్నారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం

» ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

మురళీనగర్, మే 10; జగన్ పాలనలో పేదలతో సహ ఉన్నతవర్గాలకూ సంక్షేమ ఫలాలు చేరాయని విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు అన్నారు. శుక్రవారం 51వవార్డులో లాన్సమ్ గ్రీన్ అపార్టుమెంట్ నివాసితులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించడంతోపాటు విశాఖను పరిపాలనా రాజధానిగా కావాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేయాలన్నారు. ఎమ్మెల్యే బరిలో ఉన్న తనకు అన్ని వర్గాలు ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటరు వి.ప్రసాద్, కార్పొరేటరు ఆర్.వెంకటరమణ, అనిల్‌కుమార్, అమర్, వెంకటరమణ ఉన్నారు.

పోర్టు స్టేడియం వద్ద ప్రచారం

అక్కయ్యపాలెం : నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న పోర్టు స్టేడియానికి వచ్చిన వాకర్స్‌ను వైసీపీ అభ్యర్థి కేకే రాజు శుక్రవారం సాయంత్రం కలిసి ప్రచారం నిర్వహించారు. నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆనంద్ సింగ్, దేముడు మాస్టారు పాల్గొన్నారు. గ్రేటర్ 26వ వార్డు చిన్నూరు మసీదు వీధిలో కేకే రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు బులసు జగదీష్, బొడ్డేటి కిరణ్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు. రైల్వేన్యూకాలనీలోని మసీదు వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం పెద్దలను కలిసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ సనపల చంద్రమౌళి, పరిశీలకుడు బాణాల శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ పాల్గొన్నారు.


ముస్లింలకు ప్రచార కరపత్రం అందిస్తున్న కేకే రాజు


సమావేశంలో మాట్లాడుతున్న కేకే రాజు

పలు సంఘాల మద్దతు

గ్రేటర్ 14వ వార్డు సింధూర ఫంక్షన్ హాల్లో విశాఖ కేంద్ర బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా కేకే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ, ఆనంద్ సింగ్, సుశీల తదితరులు పాల్గొన్నారు. కేకే రాజుకు విశాఖ మారుతి నాయీ బ్రాహ్మణ నాదస్వర డోలు కళాకారుల సంఘం సభ్యులు, సీరత్ కమిటీ సభ్యులు మద్దతు తెలిపారు. నక్కవానిపాలెంలోని అభయ దుర్గాదేవి వార్షిక మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అమ్మవారిని దర్శించుకున్నారు. వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ జీవీ రమణి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కి కంప్యూటర్, చైర్స్, బుక్స్ వితరణ


పాఠశాలకు సామగ్రి అందిస్తున్న ఎస్‌బీఐ ఉద్యోగులు

సీతమ్మధార, మే 10: సీతమ్మధార పీఅండ్‌టీ కాలనీలోని జీవీఎంసీ ఎస్ఎంసీహెచ్ స్కూల్‌లో చదువుతున్న 45 మంది ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 లాంగ్ నోట్ బుక్స్‌చొప్పున, బుక్స్‌రాక్, కంప్యూటర్, 12 కుర్చీలను ఎస్‌బీఐ మహిళా ఉద్యోగులు అందచేశారు. ఎస్‌బీఐ హైదరాబాద్ జనరల్ మేనేజర్ , ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ మంజుశర్మ, విశాఖపట్నం ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ అన్నుమలి అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అందచేశారు. సేవా దృక్పథంలో పేద పిల్లలకు వీటిని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ జోనల్ ఆఫీస్ మహిళా సిబ్బంది, క్లబ్ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

15,993 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్

విశాఖపట్నం, మే 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా 15,993 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈనెల 5వతేదీన ప్రారంభమైన పోలింగ్ గురువారం వరకు సాగింది. ఎన్నికలవిధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఫారం 12(డీ) జారీతో వారికి ఓటుహక్కు కల్పించారు. అత్యధికంగా పెందుర్తిలో 2,895మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. తరువాత విశాఖ తూర్పులో 2,825, గాజువాకలో 2,443, భీమిలిలో 2,410, విశాఖ ఉత్తరలో 2, 381, పశ్చిమలో 1,566, దక్షిణలో 1,473మంది ఓటు వేశారు. విశాఖలో పనిచేసి ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న వారిలో 5,005మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు.

ఈ మూడు రోజులే కీలకం

... 5వ పేజీ తరువాయి

మాట్లాడారు. శనివారం సాయంత్రంతో ప్రచారం ముగియనున్నదని, తరువాత పోలింగ్ ముగిసేంత వరకూ ప్రతి నిమిషం ఎంతో కీలకమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఏమరుపాటుతో ఉండొద్దని హెచ్చరించారు. ప్రత్యర్థి వైసీపీ కుట్రలు, కుతంత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నియోజక వర్గాల్లో పార్టీ నాయకులను సమన్వయం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే సరిచేసుకోవాలని, ప్రతి ఒక్కరి సహాయం అవసరమని గుర్తించాలన్నారు. నగరంలో అన్నివర్గాల వారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా చూసుకోవాలన్నారు. నగరంలో ఓటింగ్ శాతం భారీగా పెరిగితే కూటమికి మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ వైసీపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లామని, నగరంలో కూటమికి అనుకూల వాతావరణం ఉందని వివరించారు. సమీక్షలో విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, గణబాబు, పల్లా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

» జై భారత్ పార్టీ నార్త్ అభ్యర్థి లక్ష్మీనారాయణ


ప్రచార ర్యాలీలో లక్ష్మీనారాయణ, నాయకులు

సీతమ్మధార, మే 10: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలపడేలా ప్రణాళిక రూపొందించినట్టు జై భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నార్త్ ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం అభిమానులు, కార్యకర్తలు, పార్టీ నాయకులతో కలిసి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎన్జీవో కాలనీ నుంచి మురళీనగర్, వుడా కాలనీ, మ్యారేట్ హోటల్, మద్రిపాలెం, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, మహారాణి పార్లర్, దొండపర్తి జంక్షన్, శంకరమఠం, సీతమ్మధార, సత్యం జంక్షన్, ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు, సీతమ్మధార మీదుగా నార్త్ ఎక్‌టెన్షన్‌లోని పార్టీ కార్యాలయానికి చేరుకుంది. ఈ ర్యాలీలో సుమారు 600ల బైక్‌లు,20 కార్లతో యువకులంతా పాల్గొన్నారు. దారి పొడవునా మహిళలు ఆయనకు హారతులిచ్చి లక్ష్మీనారాయణకు జేజేలు పలికారు.

టార్చ్‌లైట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

అనంతరం ఆయన మాట్లాడుతూ టార్చ్‌లైట్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాని కోరారు. పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. తన మేనిఫెస్టోను అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా రూపొందించానన్నాడు. ఒక్కసారి గెలిపించి చట్టసభకు పంపిస్తే తానేమిటో చూపిస్తానన్నారు. అభివృద్ధి చేస్తానన్నారు.

నేటి నుంచి ప్రచారం నిలిపివేయాలి: కలెక్టర్

విశాఖపట్నం, మే 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి రాజకీయ పార్టీలు ప్రచారాన్ని నిలిపివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సూచించారు. విశాఖ ఎంపీ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నుంచే సైలెంట్ పీరియడ్, 144 సెక్షన్ అమల్లోకి వస్తుందన్నారు. 72 గంటల కాలంలో పోలీసు బృందాలు, ఎంసీసీ బృందాలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని లాడ్జిలు, హోటళ్లు, కల్యాణమండపాలు, ఫంక్షన్‌హాళ్లు తనిఖీ చేస్తాయని గుర్తుచేశారు. అనుమానిత వ్యక్తులు, బయటి వ్యక్తులు ఉంటే చర్యలు తీసుకుంటారన్నారు.పోలింగ్ ఏజెంట్ల వివరాలను నిర్దేశిత సమయంలోగా పీవో కు అందించాలని సూచించారు. ఒపీనియన్ పోల్స్ కండక్ట్ చేయడానికి వీలు లేదన్నారు. పోలింగ్ రోజు కేంద్రానికి 200 మీటర్లు పరిధిలో ఇతర వ్యక్తులు ఉండరాదన్నారు. 200 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలకు చెందిన వారు బూత్ పెట్టుకోవచ్చని, అందులో ఒకరికి మించి ఉండరాదన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు వన్‌ప్లస్ టూ, స్వతంత్ర అభ్యర్థులైతే వన్ ప్లస్‌వన్ చొప్పున వాహనాలను వినియోగించుకోవాలన్నారు. వంద మీటర్లు పరిధిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని, అందులో బీఎల్‌వో ఉండి సహకరిస్తారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అమిత్‌శర్మ మాట్లాడుతూ ఈ నెల 13న పండగ వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరగడానికి అందరూ సహకరించాలన్నారు.

నిజరూపంలో అప్పన్న దర్శనం

... 5వ పేజీ తరువాయి

చేశారు. అనంతరం ఆలయ అర్చకులు కళ్లకు గంతలు కట్టుకుని వెండి బొరిగెలతో స్వామి వారిపై పూతగా ఉండే చందనాన్ని తొలగించారు. ఆ తరువాత ప్రభాత ఆరాధనలు చేసి షోడశోపచారాలు సమర్పించి మంగళ నీరాజనాలు సమర్పించారు. అనంతరం అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం దేవాలయ అనువంశిక ధర్మకర్త, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు దంపతులు, తదితర పూసపాటి కుటుంబీకులకు తొలిదర్శనం తెల్లవారుజామున రెండు గంటలకు కల్పించారు. అంతరాలయంలో అశోక్‌గజపతిరాజు కుటుంబ సభ్యుల గోత్రనామాలతో పూజలు చేసి చందన కిరీటాన్ని శిరస్సున ఉంచారు. శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ వేదపండితులు ఆశీర్వదించగా, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి, ముఖ్య ఉత్సవ అధికారి కోడూరి రామచంద్రమోహన్ శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. పూసపాటి వంశీయుల దర్శనం అనంతరం వేకువజామున 2.30 గంటల నుంచి సామాన్య భక్తులకు దర్శనం కల్పించారు. చందనోత్సవాన్ని పురస్కరించుకుని అశోక్‌గజపతిరాజు దంపతులు, టిటిడే తరఫున వేదపండితులు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవదాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కరికల్ వలవెన్ అప్పన్నస్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తుల దర్శనం అనంతరం రాత్రి తొమ్మిది గంటలకు సంప్రదాయ పరులైన శ్రీవైష్ణవస్వాములు గంగధార నుంచి తీసుకువచ్చిన పవిత్ర జలాలతో సహస్ర ఘటాభిషేకాన్ని చేయగా, శనివారం తెల్లవారుజామున సంప్రదాయానుసారంగా మూడు మణుగుల (125 కిలోల) చందనపు ముద్దను అప్పన్న స్వామిపై తొలివిడత పూతగా అర్చకులు సమర్పించారు. దీంతో చందనోత్సవం పరిసమాప్తమైంది. చందనోత్సవం సందర్భంగా దేవదాయ శాఖ చేసిన ఏర్పాట్ల పట్ల భక్తులు పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. అప్పన్న నిజరూపాన్ని సుమారు 90 వేల మంది దర్శించుకున్నట్టు అధికారులు చెబుతున్నారు.

అన్నొచ్చాడు... తనఖా పెట్టాడు!!

... 5వ పేజీ తరువాయి

సెంటర్ సమీపానున్న జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందిన 1.93 ఎకరాలు, ప్రహ్లాద కల్యాణ మండపం, విశాఖ వేలీ స్కూల్ సమీపానున్న ఈవీఎంల గోడౌన్ సెంటర్ (అర ఎకరా) ఉన్నాయి.

అమ్మకానికి మరికొన్ని

కొన్నింటిని బ్యాంకులు వద్ద తనఖా పెట్టగా, మరికొన్నింటిని అభివృద్ధి చేసి అమ్మడానికి టెండర్లు పిలిచారు. ఆ జాబితాలో బుల్లయ్యకాలేజీ ఎదురుగా ఉన్నా ప్రాంతీయ కంటి ఆస్పత్రి, డీఎంహెచ్ఓ కార్యాలయం, కుటుంబ సంక్షేమ, శిక్షణ కార్యాయం తదితరాలు ఉన్నాయి. అలాగే మరో ఏడు భూములను ఉన్నఫళంగా విక్రయిస్తామని పలు దఫాలు ప్రకటనలు ఇచ్చారు. చినగదిలి, అగనంపూడి, ఫకీర్‌తకియా, సీతమ్మధార ప్రాంతాల్లోని, రెవెన్యూ, హోం, ఏపీఐఐసీ శాఖలకు చెందిన భూములు వేలానికి పెట్టారు. కొందరు వాటిపై న్యాయస్థానాలను ఆశ్రయించడంతో ఆ ప్రక్రియ తాత్కాలికంగా ఆగింది.

తండ్రి ఆశయం కాల రాశారు

రాజశేఖర్‌రెడ్డి హయాంలో 'రాజీవ్ స్వగృహ' అనే పథకం పెట్టి ఎండాడలో మధ్య తరగతి ప్రజల కోసం ఫ్లాట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికోసం 70 ఎకరాలు కేటాయించారు. వేలాది మంది దరఖాస్తు చేసుకుంటే..చివరకు వందల్లోకి వచ్చారు. చాలామంది డబ్బులు చెల్లించారు. ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. తండ్రి వారసుడిగా ఆ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి మధ్య తరగతి ప్రజలకు అందించాల్సి ఉండగా, దానిని ప్లాట్లుగా విభజించి అమ్మి సొమ్ము చేసుకున్నారు.

లూలూ భూమి కూడా అమ్మకానికి...

బీచ్ రోడ్డులో ఏపీఐఐసీకి చెందిన 13 ఎకరాల విస్తీర్ణంలో లులూ మాల్ నిర్మాణానికి చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు ఎంఓయూ చేసుకున్నారు. వైసీపీ అధికారంలో రాగానే వారిని తరిమి కొట్టారు. ఆ భూములను అభివృద్ధి చేయలేదు. లీజుకు ఇవ్వలేదు. కానీ అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నారు. సుమారుగా రూ.2 వేల కోట్ల విలువైన ఆ భూములను కొనడానికి ఆసక్తి ఉన్నవారిని ఆహ్వానించారు. అంత మొత్తం పెట్టడానికి ఎవరూ రాకపోతే...అభివృద్ధి చేసి వాటా ఇవ్వాలంటూ మరో ప్రకటన చేశారు. ఏదో ఒకటి చేసి దాని ద్వారా సొమ్ములు రాబట్టుకోవాలని చూస్తున్నారని గ్రహించిన కొందరు కోర్టును ఆశ్రయించడంతో ఆ ప్రక్రియ కూడా తాత్కాలికంగా ఆగింది.

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖను బజారులో పెట్టి అమ్మి సొమ్ము చేసుకోవడమే తప్ప ఇక్కడి ప్రజలకు ఉపయోగపడేదేమీ చేయలేదు. తన కోసం మాత్రం రూ.450 కోట్లతో రుషికొండపై క్యాంపు కార్యాలయం నిర్మించుకున్నారు. అంతకు మించి అదనపు హంగులు ఏమీ సమకూర్చలేదు.

నేటితో ప్రచారానికి తెర

... 5వ పేజీ తరువాయి

సమాచారం. ఈసారి సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నెలరోజులకు నోటిఫికేషన్ జారీఅయింది. అంతకుముందు...ఆ తరువాత ప్రధాన పార్టీ అభ్యర్థులు ఖరారయ్యారు. దీంతో ముందుగా ప్రకటించిన అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఆ తరువాత నామినేషన్లు దాఖలు చేసినప్పటి నుంచి అభ్యర్థులంతా ప్రచారాన్ని ఉధృతం చేశారు. నామినేషన్ల దాఖలు సమయంలో భారీ ర్యాలీలు నిర్వహించి, బల ప్రదర్శన చేశారు.

జిల్లాలో ఒక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. టీడీపీ తరఫున విశాఖ పార్లమెంటుకు ఎం.శ్రీభరత్, వైసీపీ నుంచి బొత్స ఝాన్సీ బరిలో ఉన్నారు. అభ్యర్థుల తరఫున ముఖ్యమంత్రి జగన్, కూటమి నుంచి విపక్షనేత చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జిల్లాలో పర్యటించి ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. మరికొందరు సినీతారలు నగరంలో ప్రచారం చేశారు. ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల తరఫున వారి కుటుంబసభ్యులు, బంధువులు ఊరువాడా చుట్టేసి ఓటర్లను కలుసుకున్నారు. సామాజిక సంఘాలు, ఉద్యోగసంఘాలు, వైద్యులు, లాయర్లు, కాలనీ సంక్షేమ సంఘాలను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. డిజిటల్ స్క్రీన్లు, లౌడ్ స్పీకర్లతో ప్రచారం ఉధృతంగా సాగింది.సామాజిక మాధ్యమాల ద్వారా ఓటర్లకు మరింత దగ్గరయ్యేందుకు కృషిచేశారు. కొందరు అభ్యర్థులు పార్టీలతోపాటు సొంత మేనిఫెస్టోలు విడుదల చేశారు.ప్రచారానికి తెరపడనుండడంతో ఈనెల 13న జరగనున్న పోలింగ్‌కు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఆచార్య జర్ర అప్పారావుకు సాహిత్య సేవా పురస్కారం

విశాఖపట్నం, మే 10: ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్ట్ ప్రతి ఏటా ఇస్తున్న సాహిత్య సేవాపురస్కారానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావు ఎంపికయ్యారు. ఈమేరకు ట్రస్ట్ ఛైర్మన్ ఆచార్య కేఎస్ చలం, కార్యదర్శి ఉప్పల అప్పారావు ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 18న పౌరగ్రంథాలయంలో ఆచార్య చందుసుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్ట్ నిర్వహించే సభలో పురస్కారాన్ని ప్రదానం చేస్తారు.

777 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలింగ్

భీమునిపట్నం, మే 10 : పట్టణంలోని డైట్ కళాశాలలో నాలుగు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో 777 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కేవలం ఆరుగురు మాత్రమే ఓటు వేసారన్నారు. ఈమేరకు ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో మొత్తం 1174 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాల్సి ఉండగా ఇప్పటివరకు 777 మంది మాత్రమే వినియోగించుకున్నారని చెప్పారు. కేంద్రం నోడల్ అధికారిగా ఆనందపురం తహసీల్దార్ హేమంత్ కుమార్ వ్యవహరించారు. కాగా హోమ్ ఓటింగ్ 509 మందికి 494 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్టు ఆర్‌ఓ తెలిపారు.

ఏపీఎల్ రైజింగ్ స్టార్స్ ట్రయల్స్‌కు స్పందన



ట్రయల్స్‌లో బౌలింగ్ చేస్తున్న యువ క్రికెటర్

మధురవాడ, మే 10 : మారుమూల ప్రాంతాల్లోని యువ క్రికెటర్ల కోసం ఏసీఏ పీఎంపాలెం ఏసీఏవీడీసీఏ బి గ్రౌండ్‌లో శుక్రవారం ట్రయల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ట్రయల్స్‌లో పాల్గొనడానికి రాష్ట్రం నలుమూలలు నుంచి యువత పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. వారికి బి గ్రౌండ్‌లో ఆయా ప్రాంతాల ఫ్రాంచైజీల, సెలక్టర్లు బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో ఆట తీరును పరిశీలించారని చెప్పారు. విశాఖతో పాటు గుంటూరు జిల్లా మంగళగిరిలోనూ ఏపీఎల్ సీజన్-3 కోసం ట్రయల్స్ నిర్వహించినట్టు చెప్పారు. ఏసీఏ అధ్యక్షుడు శరత్ చంద్రారెడ్డి నేతృత్వంలో ఔత్సాహిక క్రికెటర్లకు అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

సీపీఐ నేత గున్నారావుకు నివాళి



గున్నారావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

తగరపువలస, మే 10 : సీపీఐ నాయకుడు తెడ్డాపు గున్నారావు తృతీయ వర్ధంతి శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు అల్లు బాబూరావు ఆధ్వర్యంలో పలువురు గున్నారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చిట్టివలస జూట్‌మిల్లు కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన గున్నారావు సేవలను వక్తలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తెడ్డాపు గోపాల్, చిల్ల రామ్‌పైడి, మావూరి తౌడు, మోర అప్పలరాజు, నూలు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి ఫర్నీచర్ వితరణ

ఎంవీపీ కాలనీ, మే 10 : ఎంవీపీ కాలనీలోని నగర శాఖా గ్రంథాలయానికి కెనరా బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ ఫర్నీచర్ వితరణగా అందజేసింది. యూనియన్ 74వ ఫౌండేషన్ డే సందర్భంగా ఒక బీరువా, 15 కుర్చీలు, ఒక ఆఫీస్ టేబుల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి మహీంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, కన్వీనర్ ప్రసన్న లక్ష్మి, సహాయ కన్వీనర్ విశాలి, గ్రంథాలయాధికారి ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

సిరిపురం : విశాఖ ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో జీవీఎంసీ హైస్కూల్‌కు ఒక కంప్యూటర్, బుక్స్ రాక్, కుర్చీలు, నోట్ పుస్తకాలు వితరణ చేశారు. ఎస్‌బీఐ మహిళా ఉద్యోగులు సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలోఎస్‌బీఐ లేడీస్ క్లబ్ అమరావతి సర్కిల్ ప్రెసిడెంట్ మంజుశర్మ, ప్రెసిడెంట్ అన్నుమలి, జోనల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 24, వంకాయలు (తెలుపు) 24, వంకాయలు (నలుపు) 24, బెండకాయలు 32, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 46, బీరకాయలు 40, ఆనపకాయలు 18, కాలీఫ్లవర్ 32, క్యాబేజ్ 28, క్యారెట్ 30, దొండకాయలు 32, బంగాళా దుంపలు 28, అరటికాయ (పె)7, అరటికాయ (చి)5,మునక్కాడలు (కిలో) 65, అల్లం (పాతది) 110, బరబటి 40, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 110, గోరుచిక్కుడు 34, దోస కాయలు 30, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 46, ఆగాకర 52, పొటల్స్ 62, కీరదోస 32, కాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 48, చిలగడదుంపలు 28,కంద 64, దేముడు చిక్కుడు 54, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 70, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 133
ఫారం ధర	-- 153
విత్ స్కిన్	-- 276
స్కిన్‌లెస్	-- 286

మరికొన్ని సిటీ వార్తలు పేజీ III లో..



చిన్న జీయరుస్వామి ఆశీస్సులందుకుంటున్న గంటా శ్రీనివాసరావు



శ్రీభరత్, గంటా శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలో చేరిన పోతిన శివ, తదితరులు

కూటమి గెలుపు ఖాయం : గంటా

భీమునిపట్నం, మే 10 : రాష్ట్రంలో కూటమి గెలుపు ఖాయమని భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన మంగమారిపేట వారిజ ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో త్రిదండి చిన్న జీయరు స్వామిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర, జాతీయ రాజకీయ పరిస్థితులపై కాసేపు మాట్లాడారు. మధ్యాహ్నం 12.25 నుంచి 12.35 నిమిషాల వరకూ గంటా స్వామివారి సన్నిధిలో గడిపారు. కార్యక్రమంలో సన్ విద్యా సంస్థల చైర్మన్ శ్రీకాంత్, భీమిలి టీడీపీ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, డాక్టర్ సోమనాథ్, వారిజ ఆశ్రమ నిర్వాహకులు రాజు, నారాయణరెడ్డి, శ్రీరామాంజనేయులు, కాశీరాజు, గరికిన కింగ్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి పోతిన శివ

కొమ్మాది : చంద్రబాబు నాయకత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని మాతృశ్రీ బిల్డర్స్ అధినేత,మధు రవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతిన శివ అన్నారు. బక్కన్నపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రధాన అనుచరుడు పోతిన శివ ఆయన సోదరుడు వెంకట రామారావు తమ అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. వారికి పీఎంపాలెంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, భీమిలి అసెంబ్లీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోతిన శివ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న అవంతి



రెడ్డిపల్లిలో ముత్తంశెట్టికి హారతులు పడుతున్న మహిళలు

ఓటింగ్ ఎక్కువ శాతం జరిగేలా చూడండి

భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి

ఆనందపురం, మే 10 : ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓటింగ్ జరిగేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఆయన వేములవలస గ్రామంలో ఉన్న పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత ఎక్కువ ఓటింగ్ జరిగితే అంత లాభం వైసీపీకి ఉంటుందన్నారు. ప్రధానంగా మహిళా ఓటర్లు ఎక్కువ శాతం ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రాల్లో వృద్ధులు ఓటింగ్ చేసేటప్పుడు ఇదివరలో ఉపాధ్యాయులు ఓటింగ్ చేసేవారని ఇప్పుడు అలా జరగకుండా చూడాలన్నారు. ఆయా వృద్ధుల్లోని కుటుంబ సభ్యులు ఎవరైనా ఆయనకు సహాయకుడిగా పంపించి ఓటింగ్ చేసేలా పోలింగ్ బూత్ ఏజెంట్లు చూడాలని చెప్పారు. ఐదేళ్లలో ఎటువంటి అవినీతి లేకుండా అందరి సహకారంతో ఎంతో అభి వృద్ధి చేశానని, ఇటీవల కొంతమంది సర్పంచులు పార్టీ ఫిరాయింపులు చేస్తున్నారని అటువంటి వారిని పట్టించుకోవద్దని చెప్పారు. గత ఎన్నికల్లో ఇప్పుడు ఎవరైతే పార్టీ మారుతున్నారో వారు తనకు ఓటు వేయలేదని, తాను మంత్రిగా ఉన్నప్పుడు స్వప్రయోజనాల కోసం మాత్రమే వారు పార్టీలో చేరారన్నారు. ఇప్పుడు వారు పార్టీ మారితే వైసీపీకి ఏమీ నష్టం లేదని, భారీ మెజారిటీతో గెలుస్తామని తెలిపారు. వైసీపీ అండతో గెలుపొందిన సర్పంచులు ఆ పదవులకు రాజీనామా చేసి వారి నైతిక విలువలను కాపాడుకోవాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోరాడ వెంకటరావు, బంక సత్యన్నారాయణ, మజ్జి వెంకటరావు పాల్గొన్నారు. కాగా వెల్లంకి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పడాల రమణ వైసీపీలో చేరారు. ఆయనకు ముత్తంశెట్టి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

పద్మనాభంలో బైక్ ర్యాలీ

పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల్లో ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు మద్దతుగా పార్టీ శ్రేణులు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పద్మనాభంలోని కుంతీమాధవ స్వామి ఆలయం వద్ద ప్రారంభమయిన ర్యాలీ శేరిఖండం, రెడ్డిపల్లి, తునివలస, చిన్నాపురం, నేరేళ్లవలస, అయినాడ, బీఆర్. తాళ్లవలస, కోరాడ,వెంకటాపురం, రేవిడి,పాండ్రంగి, అనంతవరం, పెంట, కొవ్వాడ గంధవరం గ్రామాల మీదుగా సాగింది. ర్యాలీతో పాటు ముత్తంశెట్టి రోడ్‌షో చేశారు. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులతో ఘన స్వాగతం, పలికారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లిలో జరిగిన సభలో ముత్తంశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం అందుతున్న పథకాలు మళ్లీ పొందాలంటే వైసీపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలను గ్రామంలోనే అందించే ఏర్పాటు చేశామన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అవన్నీ రద్దు చేస్తారన్నారు. పద్మనాభం-రెడ్డిపల్లి రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టును టీడీపీకి చెందిన గుత్తేదారు పొందారన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు రావాలన్న ఆలోచనతో ఆయన రోడ్డు పనిని ప్రారంభించలేదని, దీంతో వేరే కాంట్రాక్టరుతో పనులు ప్రారంభించామని చెప్పారు. ప్రస్తుతం కొంత వరకు పనులు జరిగాయని, మిగిలిన పనులు ఎన్నికల తరువాత పూర్తి చేయిస్తామన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కె. లక్ష్మణరావు, ఎంపీపీ కె. రాంబాబు, జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



పెదజాలారిపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి



పాదయాత్రలో ఓటర్లకు నమస్కరిస్తున్న రామకృష్ణబాబు

చంద్రబాబు పాలనతోనే రాష్ట్రాభివృద్ధి

తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు

పెదవాల్తేరు, మే 10 : చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన 19వ వార్డు కార్పొరేటర్ నొల్లి నూకరత్న ఆధ్వర్యంలో పెదజాలారిపేట గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా వెలగపూడి మాట్లాడుతూ పెదజాలారిపేట భూములు రాజుల పేరు చెప్పి దొడ్డిదారిన వైసీపీ నాయకులు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నేతల నుంచి భూములు, ఆస్తులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తనకు నాలుగోసారి కూడా అవకాశం ఇస్తే అన్ని వేళల అందుబాటులో ఉండి, ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయ కులు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

ఎంవీపీ కాలనీ : జీవీఎంసీ 18 వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి పుక్కెళ్ల ధనలక్ష్మీ శంకర్ శుక్రవారం టీడీపీలో చేరారు. ఆమెకు తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు తన క్యాంపు కార్యాలయంలో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన వుడా మాజీ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఆమె భర్త వెంకటరావు ఆధ్వర్యంలో ధనలక్ష్మి తదితరులు పార్టీలో చేరారు. వారికి వార్డు కార్పొరేటరు గొలగాని మంగవేణి పోలరావు స్వాగతం పలికారు. మత్స్యకార నాయకులు పేర్ల మసాను, కారి రామారావు, కోవిరి నూకరాజు తదితరులు కూడా పార్టీలో చేరారు.



18వ వార్డులో వెలగపూడి సమక్షంలో పార్టీలో చేరిన ధనలక్ష్మి

వెంకోజీపాలెం : జీవీఎంసీ 15వ వార్డు సింహాద్రిపురం, దుర్గానగర్ కొండవాలు ప్రాంతంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ ఆధ్వర్యంలో మహిళలు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.. తూర్పు నియోజకవర్గంలో మళ్లీ వెలగపూడి రామకృష్ణబాబును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అలాగే భీమిలి నియోజకవర్గంలో గంటా శ్రీనివాస రావును, ఎంపీగా భరత్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ప్రధాన కార్యదర్శి మళ్ల రవికుమార్, కర్రి గౌరి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు. అలాగే 16వ వార్డు టీడీపీ అధ్యక్షుడు నారు గోపి, ముగడ వాసు ఆధ్వర్యంలోనూ పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లా ఉమారాణి, మొల్లి శంకర్, మొల్లి శోభ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం జగన్‌తోనే సాధ్యం



పెదజాలారిపేటలో ప్రచారం చేస్తున్న ఎంవీవీ సతీమణి నాగజ్యోతి, తదితరులు

ఎంవీవీ సతీమణి నాగజ్యోతి

పెదవాల్తేరు, మే 10 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ సతీమణి నాగజ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె 19వ వార్డు పెదజాలారిపేట, లాసన్స్ బే కాలనీ, వైసీపీ కార్యాలయం ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని స్థానికులను కోరారు.ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన నవరత్నల పథకాలపై ప్రజలకు వివరిస్తూ మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. అలాగే ఎమ్మెల్యేగా ఎంవీవీని, ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో 19వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి సూరడా వెంకటలక్ష్మీ దాస్, వాడమోదుల గణేష్, ఎంవీవీ కుటుంబ సభ్యులు శరత్, జ్ఞానీతా, గన్నమనేని పద్మ, మందాడి రాధిక, నందిని, సీతామహాలక్ష్మి, జి. శ్రీదేవి, భాషా, తదితరులు పాల్గొన్నారు.

కూటమికి మద్దతు ఇవ్వండి : శ్రీభరత్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

మధురవాడ, మే 10 : ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మద్దతుగా నివాలని ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్ కోరారు. శుక్రవారం ఆయన పీఎంపాలెం ఎంవీవీ సిటీ అపార్ట్‌మెంట్‌వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నా.. యువతకు ఉద్యోగాలు రావాలన్నా.. కూటమి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని చెప్పారు.

స్వగ్రామాలకు వలస కార్మికులు

మధురవాడ, మే 10 : ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి మధురవాడ పరిసర ప్రాంతాల్లోని వలస కార్మికులు పెద్ద సంఖ్యలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు తరలివెళుతున్నారు. మధురవాడ పరిసరాల్లో ఉపాధి కోసం వచ్చిన వలస కార్మికులు ఎక్కువగా భవన నిర్మాణ రంగంలో ఉన్నారు. వారంతా మధురవాడ, పీఎంపాలెం, మారికివలస, తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. కానీ వారి ఓట్లు ఇంకా స్వగ్రామాల్లోనే ఉండడంతో ఓటు వేయడానికి కుటుంబాలతో పాటు అక్కడికి వెళుతున్నారు.

చందనోత్సవంలో మారని పోలీసుల తీరు

సింహాచలం, మే 10 : వరాహలక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనంలో గత ఏడాది జరిగిన పొరపాటును పోలీసులు పునరావృతం చేశారు. గత ఏడాది సింహాచలం దేవస్థానానికి చెందిన కొందరు మహిళా ఉద్యోగులను ఆలయంలోకి వెళ్లకుండా అడ్డుకుని పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఈసారి సమీక్ష సమావేశాల్లో ఇదే అంశాన్ని దేవస్థానం అధికారులు పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా అటువంటిది ఏదీ జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కానీ కలెక్టర్ మాట కూడా అమలుకు నోచుకోలేదు. శుక్రవారం తెల్లవారుజామున ఆలయంలో విధులు నిర్వర్తించేందుకు వచ్చిన ముగ్గురు నాల్గవ తరగతి ఉద్యోగులను డ్యూటీ పాసులు, ఐడీ కార్డులు ఉన్నప్పటికీ పీఆర్‌ఓ ఆఫీసు గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు మీడియా పాయింట్ వద్ద చాలాసేపు నిరీక్షించి, చివరికి తమ అధికారుల చొరవతో విధుల్లోకి వెళ్లగలిగారు.

ఎట్టకేలకు అందుబాటులోకి ఎలక్ట్రిక్ బస్సు



సింహాచలం, మే 10 : సింహాచలం దేవస్థానం పరిధిలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరింది. గత ఏడాది జరిగిన పాలక మండలి సమావేశంలో ఒక్కొక్క బస్సుకు రూ. 1.3 కోట్లు వెచ్చించి రెండు బస్సులు కొనుగోలు చేయాలని దేవస్థానం అధికారులు నిర్ణయించి, సంబంధిత కంపెనీకి వర్కు ఆర్డర్ జారీ చేసి అడ్వాన్సుగా కొంత మొత్తాన్ని చెల్లించారు. ఈమేరకు చందనోత్సవం వేళ ఒక బస్సును కంపెనీ సింహాచలం చేర్చింది.దానికి అవసరమైన చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రసాద పథకం నిధులతో చేపట్టాలని దేవస్థానం అధి కారులు నిర్ణయించారు. త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సుల సేవలు భక్తులకు అందుబాటులోకి రానున్నాయి.

చంద్రబాబుతోనే ఉద్యోగులకు భవిష్యత్తు

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు డీఎన్ రెడ్డి



మద్దిలపాలెం, మే 10 : కూటమి అధికారంలోకి వస్తేనే సచివాలయ ఉద్యోగులకు భవిష్యత్తు ఉంటుందని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు, విశాఖ పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు డీఎన్ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన మద్దిలపాలెంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజల వద్దకే పాలనని గొప్పలకు పోయి జగన్ ఏర్పాటు చేసిన సచివాలయాల్లో అన్నీ సమస్యలేనన్నారు. ఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరిన వారికి శ్రమకు తగిన జీతం చెల్లించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలోని 15,004 సచివాలయాల్లో 1.26 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని వారి కుటుంబాల ద్వారా వైసీపీ ఐదు లక్షల ఓట్లు లబ్ధి పొందుతుందన్నారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించేసరికి తనను పక్కన పెట్టారని చెప్పారు. చంద్రబాబు వలంటీర్లకు రూ. 10 వేలు ఇస్తానని ప్రకటించడం హర్షణీయన్నారు.

బస్సు షెల్టర్ తొలగింపుతో ఇబ్బందులు



బస్సు షెల్టర్ తొలగించిన ప్రదేశం

భీమునిపట్నం, మే 10 : పట్టణంలోని పాత బస్టాండ్‌లో సిటీ బస్సు ప్రయాణికులకు సౌకర్యంగా ఉన్న బస్సు షెల్టర్‌ను జీవీఎంసీ అధికారులు తొలగించారు. నాలుగు రోజుల క్రితం దీన్ని కూల్చివేశారు. ఆ స్థానంలో వెంటనే బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పినప్పటికీ ఇప్పటివరకూ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బస్సు షెల్టర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా అష్టలక్ష్మీ దేవాలయం వార్షికోత్సవం



పల్లకీ సేవ నిర్వహిస్తున్న అర్చకులు

కొమ్మాది, మే 10 : అన్నంరాజునగర్‌లో అష్టలక్ష్మీ దేవాలయం వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు చామర్తి శ్రీధరస్వామి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం జరిపి సాయంత్రం మాడవీధుల్లో పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణుల కల్యాణం వైభవంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సత్యనారాయణ, రమాదేవి దంపతులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధరల పెరుగుదల, విద్యుత్, ఆర్టీసీ చార్జీల పెంపుతో వైసీపీ సర్కారుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మరో 48 గంటల్లో పోలింగ్ ప్రారంభం కానున్నది. గత, ప్రస్తుత ప్రభుత్వాల పనితీరు, మేనిఫెస్టోలు, నేతల మాటలు, హామీలు శ్రద్ధగా గమనిస్తూ వచ్చిన ఓటర్లు ఇప్పటికే ఎవరికి ఓటు వేయాలో ఒక నిర్ణయానికి వచ్చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నాడిని తెలుసుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' బృందం ప్రయత్నం చేసింది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని వివిధ వర్గాలు, వయసుల వారిని పలకరించింది. అత్యధికులు తెలుగుదేశం, జనసేన, బీజేపీలతో కూడిన కూటమి వైపు మొగ్గు చూపుతున్నట్టు ఈ సందర్భంగా స్పష్టమైంది. నిత్యావసర ధరల పెరుగుదల, ఆర్టీసీ, విద్యుత్ చార్జీల పెంపు, రహదారుల సమస్య, నిరుద్యోగ సమస్య, పంటలకు గిట్టుబాటు ధరలు దక్కకపోవడం పలువురు ప్రస్తావించారు. అప్పులు చేసి పంచుతామనే విధానం సరికాదని, సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూడా ముఖ్యమని చాలామంది అభిప్రాయపడ్డారు. మరికొంతమంది కూటమి మేనిఫెస్టో తమను ఆకట్టుకుందని పేర్కొన్నారు. అతికొద్దిమంది మాత్రం వైసీపీ ప్రభుత్వ పనితీరు ఫర్వాలేదని, పథకాలతో తాము లబ్ధి పొందినట్టు చెప్పారు. - ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్

పబ్లిక్ పల్స్



కూటమికే మొగ్గు

రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటేస్తాం



యువతకు ఉపాధి అవకాశాలు ఉండాలి. అలాగే రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలి. ఇవన్నీ ఆలోచించే ఓటు వేస్తాం. అలాగే పోటీ చేసే వ్యక్తి కూడా ఎలాంటి వారన్నది ఆలోచిస్తాం. సామాన్యులు బతకాలంటే నిత్యావసర ధరలు అందుబాటులో ఉండాలి. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ఓటుకు డబ్బులిచ్చినంత మాత్రాన ఓటేసే పరిస్థితి లేదు. ఆలోచించే ఏది మంచిది అనుకుంటే అటువైపే ఉంటాం. ఎప్పుడూ ఒక పార్టీకే ఓటేసే పరిస్థితి లేదు. ప్రభుత్వ పనితీరు బట్టి ఎన్నికల్లో ఓటు ఎటు వేయాలో నిర్ణయించుకుంటాం.

- **పోతిరెండి ఈశ్వరరావు,** విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఎంవీపీ కాలనీ

పంచడమే కాదు, సంపద పెంచడమూ తెలిసుండాలి



స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మారిపోయింది. ఇది చాలా దారుణం. అన్ని వస్తువుల ధరలు అనూహ్యంగా పెరిగిపోయాయి. సంక్షేమ పథకాలు ఇవ్వడమే కానీ, రాష్ట్ర ఆర్థిక వనరులను ఎలా పెంపొందించుకోవాలో అనే సూత్రాన్ని ప్రస్తుత సర్కారు విస్మరించింది. చంద్రబాబు పాలనలో అయితే సంక్షేమ పథకాలు ఎన్ని ఉన్నా, సంపద సృష్టించడం తెలిసిన పరిపాలనాదక్షుడు చంద్రబాబు. దేశంలోనే మేధావిగా గుర్తింపు పొందిన చంద్రబాబును నోటికొచ్చినట్టు మాట్లాడ్డం ప్రజలను బాధించింది.

- **తంగెళ్ల శ్రీనివాస్,** వస్త్ర వ్యాపారి, సీహెచ్‌ఎల్‌పురం, నక్కపల్లి మండలం

చంద్రబాబుకే...



టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు బాగున్నాయి. ముఖ్యంగా మహిళలకు, రైతులకు, వృద్ధులకు, దివ్యాంగులకు పెద్దపీట వేశారు. దీంతో చంద్రబాబుకు ఓటు వేయాలని అనుకుంటున్నాను. జగన్ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, ఎరువుల ధరలు పెరిగిపోయాయి. పంటలకు గిట్టుబాటు ధర లేదు. అందుకే చంద్రబాబుకు ఓటు వేయాలని మా కుటుంబ సభ్యులు అనుకుంటున్నాం.

- **బోను ముత్యాలనాయుడు,** మంచాల, చీడికాడ మండలం

బాబు వస్తే జాబు



చంద్రబాబు అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విశ్వసిస్తున్నా. వైసీపీ ప్రభుత్వం గ్రామ సచివాలయం మినహా ఇతర శాఖల్లో ఖాళీగానున్న పోస్టులు భర్తీ చేయలేదు. బ్యాక్‌లాగ్ పోస్టుల ప్రస్తావన లేదు. నవరత్నాలు అంటూ అభివృద్ధిని పట్టించుకోలేదు. జీవో నంబరు-3 పునరుద్ధరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ జీవో ఆదివాసీలకు చాలా విలువైంది. కూటమి అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. కూటమి పథకాల మేనిఫెస్టో బాగుంది. కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని నిర్ణయం తీసుకున్నాను.

- **దేవరాజు బాలక్రిష్ణ,** దేవరాపల్లి

బాబు వస్తే చిరు వ్యాపారుల బతుకులు బాగుంటాయి



చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మాలాంటి చిరు వ్యాపారులకు సబ్సిడీ రుణాలు అందుతాయన్న నమ్మకంతో పాటు, వ్యాపారాలు కూడా బాగుపడతాయన్న ఆశతో ఈసారి ఆయనకు ఓటు వేయాలనుకుంటున్నాం. గతంలో టీడీపీ పాలనలో మాకు సబ్సిడీ రుణాలు అవీ బాగానే వచ్చేవి. ఈ ఐదేళ్లలో రుణాలు ఏవీ లేవు. వ్యాపారాలు కూడా బాగా దెబ్బతిన్నాయి. చంద్రబాబు అధికారంలోకి వస్తే మళ్లీ మా పరిస్థితి బాగుపడుతుందని, మా పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్న నమ్మకం కూడా కలుగుతుంది. నిత్యావసరాల ధరలు కూడా తగ్గుతాయని భావిస్తున్నాం. చోడవరంలో సైతం అభివృద్ధి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి.

- **ఆబోతు శ్రీనివాసరావు,** పండ్ల వర్తకుడు, చోడవరం

ఏం చేశారని జగన్‌కు ఓటు వేయాలి



ఏం అభివృద్ధి చేశారని జగన్‌కు ఓట్లు వేయాలి. రోడ్లు వేశారనా?, లేక భూముల రీసర్వేలో పాస్ పుస్తకాలపై ఆయన ఫొటో పెట్టుకున్నారనా?, విద్యుత్ చార్జీలు ఒకటికి మూడింతలు పెంచారనా..ఏం చూసి వైసీపీకి ఓటు వేయాలి. గ్రామం విడిచి ఎక్కడికి వెళ్లాలన్నా గతుకుల రోడ్లపై అవస్థలే. వైసీపీ ప్రభుత్వం రైతులకు చేసిన మేలు ఏమిటి?. మరోసారి ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతిపాలే. గత టీడీపీ హయాంలో బోర్లు వేశారు. చెరువులు అభివృద్ధి చేశారు. ఇప్పుడు మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో రైతులకు అన్నివిధాలా మేలు జరుగుతుందని భావిస్తున్నా. అందుకే టీడీపీకే నా ఓటు వేసి తీరుతాను.

- **కలగ రామరాజు,** రైతు, గుమ్మాళ్లపాడు, రావికమతం మండలం

బతకడం కష్టంగా ఉంది



డిగ్రీ చదువుకున్నాను. మా కుటుంబ పరిస్థితుల వల్ల కొరియర్ సంస్థలో పనిచేస్తున్నాను. ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్లు లేవు. నిరుద్యోగం పెరిగిపోతున్నా పట్టించుకోవడం లేదు. అప్పులు మీద అప్పులు చేసి వారు అనుకున్న విధానంలో పంచిపెడుతోంది. మాలాంటివాళ్లం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. నిత్యావసర సరకుల ధరలు అదుపులేకుండా పెరిగిపోతున్నాయి. బతకడం కష్టంగా మారుతుంది. దీనిని బట్టి నేను ఓటు ఎవరికి వేస్తానో మీకు అర్థమయ్యే ఉంటుంది.

- **ఆదిత్య,** ప్రైవేటు ఉద్యోగి, భీమిలి

ఐదేళ్లుగా పనులు దొరకడం లేదు



మాలాంటి వాళ్లం బతకలేకపోతున్నాం. పప్పులు, ఆయిల్, కూరగాయలు...ఇలా అన్ని వస్తువుల ధరలు పెరిగిపోయాయి. ముఖ్యంగా పనులు దొరకడం లేదు. కనీసం పని ఉంటే అంత ఇబ్బందిగా ఉండదు. చేద్దామన్న ఐదేళ్లుగా సరైన పని దొరకడం లేదు. రోజంతా పనిచేస్తే వచ్చిన డబ్బుతో ఆ రోజే గడుస్తుంది. పని లేకపోతే చాలా ఇబ్బంది పడుతున్నాం. ఏదైనా కడితేనే మాకు పని ఉంటుంది. పని కల్పించే ప్రభుత్వానికి మాత్రమే నేను ఓటు వేస్తాను.

- **ఎస్.రమణ,** గాజువాక

ప్రభుత్వం మారితే మరింత లబ్ధి



ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న పథకాలు బాగున్నాయి కానీ అంతకు మించి రైతులకు లబ్ధి చేకూరుస్తామని కూటమి పార్టీలు ప్రకటించాయి. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వం మారితే రైతుగా మాకు మరింత లబ్ధి కలిగే అవకాశం కలుగుతుంది. మిగిలిన వర్గాల్లోనూ అదే ఆశ ఉంది. ఈ తరుణంలో రాష్ట్రంలో పాలకులు మారితేనే బాగుంటుందనే అభిప్రాయంతో ఉన్నాను.

- **పీటా రాంబాబు,** రైతు, రాజేంద్రపాలెం, కొయ్యూరు

రాష్ట్రాన్ని పునర్నిర్మించగల నాయకత్వం అవసరం



సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసే సమర్థవంతమైన నాయకత్వానికే ఈ ఎన్నికల్లో నా మద్దతు. అసమర్థత, అవినీతి పాలనతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయగల నాయకత్వం అవసరం. ఉపాధి లేమి, పెరిగిన నిత్యావసర ధరలు, పెంచిన విద్యుత్, ఆర్టీసీ చార్జీలు నడ్డివిరిచాయి. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో సాగు ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు కావడంతో తిరోగమనంలో పయనిస్తుంది. సుస్థిర అభివృద్ధి సాధించే విజన్ కలిగిన పాలకుడుకే ఈసారి నా మద్దతు.

- **తమరాన శివకృష్ణ,** రైతు, ఎల్‌బీపీ అగ్రహారం, బుచ్చెయ్యపేట మండలం

సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలి



వైసీపీ ప్రభుత్వం సంక్షేమమే కాకుండా అభివృద్ధిపైన కూడా దృష్టి పెడితే బాగుండేది. గత ఐదేళ్లలో కేవలం సంక్షేమానికి పరిమితమైంది. అభివృద్ధి పెద్దగా కనిపించలేదు. రాజధానిపై కూడా స్పష్టత లేకపోవడంతో ప్రజలు అయోమయంలో ఉన్నారు. జోడెద్దుల మాదిరిగా సంక్షేమం, అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది.

- **కె.వెంకటలక్ష్మి,** గృహిణి, శ్రీరామనగర్ కాలనీ, అనకాపల్లి

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి



కూటమి గెలిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నా యువకులు, ఉద్యోగులు, విద్యావంతుల్లో స్పందన కూడా చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేయాలనేలా ఉంది. చంద్రబాబు, కేంద్రంలోని ప్ర ధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తారని నమ్ముతున్నా..అందుకే నేను ఎన్నికల్లో కూటమికే మద్దతిస్తాను.

- **శివప్రసాద్,** రామ్‌నగర్, విశాఖపట్నం

గిరిజన గ్రామాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు



వైసీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదు. ఐదేళ్లలో ఏనాడు వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీలు మా సమస్యలను అడిగింది లేదు. గత ఎన్నికల ముందు ఓట్లు అడిగేందుకే వచ్చారు, మళ్లీ రాలేదు. గ్రామాలకు రహదారులు, మంచినీటి పథకాలు లేవు. ఒక్కరికి కూడా పక్కా గృహం మంజూరు చేయలేదు. నిత్యావసర ధరలు బాగా పెరిగిపోయాయి. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వస్తే గిరిజనులకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నాం. ఈసారి కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని నిర్ణయించుకున్నాం. - **ముక్కలి వాసుదేవరావు,** జీకేవీధి

పిల్లల భవిష్యత్తు కోసం టీడీపీకి ఓటు వేస్తా



2019 ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేశాను. ఈసారి పిల్లల భవిష్యత్తు కోసం టీడీపీకి ఓటు వేస్తాను. మా పిల్లలు డిగ్రీ పూర్తిచేశారు. వైసీపీ అధికారంలోకి వస్తే పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ ఆ పరిస్థితులు లేవు. దీంతో ఈసారి ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని టీడీపీ హామీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది.

- **ఊడి అప్పలరాజు,** జి.కొత్తూరు జంక్షన్, గొలుగొండ మండలం

జగన్ కంటే చంద్రబాబు పాలన బాగుందనిపిస్తుంది



చంద్రబాబు పాలన చూశాం. జగన్ పాలన కూడా చూశాం. జగన్ పాలన కంటే చంద్రబాబు పాలన బాగుందనిపిస్తుంది. జగన్ వచ్చిన కొత్తలో ఇసుక లేక కార్మికులు చాలా ఇబ్బందిపడ్డారు. ధరల కూడా పెరిగాయి. చంద్రబాబు పాలనలో ఇలాంటి ఇబ్బంది ఎప్పుడూ లేదు. పథకాల పేరుతో ఒక చేత్తో డబ్బులిచ్చి మరొక చేత్తో లాక్కుంటున్నారనిపిస్తుంది. చంద్రబాబు కూడా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పథకాలు ఇచ్చారు. అప్పుడు పన్నులు, ధరలు పెద్దగా లేవు. ఈసారి మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. చంద్రబాబు పాలన వస్తే బాగుటుందని అనుకుంటున్నాను.

- **కంబాపు మల్లమ్మ,** గోపాలపట్నం

ఐటీని అభివృద్ధి చేయగలిగిన వారికే...



ఐటీ సెక్టార్‌లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఎక్కడో దూర ప్రాంతాల్లో ఉన్న ఐటీ సంస్థల్లో కంటే రాష్ట్రంలో ఐటీ సెక్టార్ అభివృద్ధి చేస్తే ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయి. అందువల్ల ఐటీ సెక్టార్‌ను అభివృద్ధి చేయాలనుకునే ఆలోచన ఉన్నవారికి ఓటువేసి గెలిపించుకుంటాం. రాష్ట్రాన్ని సాంకేతిరంగంలో అభివృద్ధి చేయగల దార్శనికత, శక్తి సామర్థ్యాలు ఉన్న అధినేత కావాలి. అలాంటివారిని ఎన్నికోవడం వల్ల అన్ని విధాలుగా మేలుజరుగుతుందని భావిస్తున్నాం.

- **తాటికొండ ధరణి,** సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని, నడుపూరు

జగన్ ప్రభుత్వ పనితీరు బాగానే ఉంది



మా ఊరు వరహా నదిపై వంతెన నిర్మించలేదు. కానీ జగన్ ప్రభుత్వం పనితీరు బాగానే ఉంది. అప్పులు చేసినా పేదవాళ్లకు పెడుతున్నాడు, రైతు భరోసా కింద వ్యవసాయానికి పెట్టుబడి ఇస్తున్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తున్నాడు. ఏ పని అయినా వలంటీర్లు చేసి పెడుతున్నారు. ఇక ధరలంటారా ఏ ప్రభుత్వం వచ్చినా పెరుగుతాయి.

- **శానాపతి బాబురావు,** వ్యవసాయ రైతు, పందూరు, కోటవురట్ల మండలం

డబ్బులు వేయడం కాదు, అభివృద్ధి చూపించాలి



నేను ఏదైనా పనిమీద రోలుగుంట నుంచి చోడవరం వెళ్లాలంటే నరకం చూస్తున్నాను. సరైన రోడ్డు లేదు. ఈ ఐదేళ్లలో కనీసం పట్టించుకునే నాథుడే కనిపించలేదు. ప్రజలకు పథకాల ద్వారా ఖాతాల్లో డబ్బులు వేయడం కాదు, అభివృద్ధి కూడా చేసి చూపించాలి. నిత్యం ఈ రహదారిపై వేల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అంతా ఇబ్బందులు పడుతూనే ఉన్నాం. ఈసారి అభివృద్ధి చేసే పార్టీకే ఓటు వేస్తాను.

- **ఉప్పలపు గణపతి,** రోలుగుంట

మద్య నిషేధమన్నారు... ఎక్కడ?



జగన్ పాలనలో ధరలన్నీ ఆకాశంలో ఉన్నాయి. మాలాంటి సామాన్యులు ఇంకేం బతుకుతాం. మద్య నిషేధమన్నారు. అదీ లేదు. కుటుంబ యజమాని సంపాదించిన కూలి డబ్బుల్లో సగం మద్యానికే ఖర్చయిపోతోంది. ఈ పరిస్థితిలో ప్రభుత్వం మారాలి. ఎన్నికల్లో కూటమికే ఓటేస్తాం.

- **ఎకిరెడ్డి రమణమ్మ,** కూలీ, తోటగరువు, ఆరిలోవ

కొత్త చట్టాల ద్వారా రైతులకు అన్యాయం



ఈసారి ఎన్నికల్లో ప్రభుత్వం మారాలి. జగన్ పాలనలో ఇబ్బందులు పడ్డాం. కొత్తగా భూ చట్టాలు తీసుకువచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారు. గతంలో రైతులకు సబ్సిడీలపై వ్యవసాయ పరికరాలు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా లభించడం లేదు. నిత్యావసర సరకుల నుంచి విద్యుత్ చార్జీల వరకు అన్నింటినీ పెంచేశారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అందరికీ బాగుంటుంది. అందుకే మార్పు కోసం ఓటు కూడా ఈసారి టీడీపీకే వేస్తాను.

- **బుద్ధా సత్యనారాయణ,** రైతు, మాడుగుల

ఈ ప్రభుత్వం మారితేనే కడుపు నిండా భోజనం



ఈ ప్రభుత్వంలో ఒకరోజు పని ఉంటే రెండు రోజులు ఉండడం లేదు. భవన నిర్మాణ సామగ్రి ధరలు భారీగా పెరిగిపోవడంతో పనులు పూర్తిగా తగ్గిపోయాయి. తాపీమేస్త్రీలకు పనులు లేకపోవడంతో వారి వెనుక పనులు చేస్తున్న మాకు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఉపాధి పనులకు వెళుతున్నాం. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గత ప్రభుత్వంలో కూలి పనులు చేతినిండా ఉండేది. ఈ ప్రభుత్వం మారితేనే మాకు కడుపు నిండా భోజనం దొరుకుతుంది.

- **ఇటంశెట్టి దొరబాబు,** రాచపల్లి, మాకవరపాలెం మండలం

మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తే బాగుంటుంది



ఈ ప్రభుత్వంలో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. గతంలో ధాన్యం దళారులకు అమ్ముకోవాల్సి వచ్చేది. ఇప్పుడు వారితో పనిలేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా విక్రయించుకోగలుగుతున్నాం. ధాన్యం అమ్మిన ఇరవై రోజుల్లో డబ్బులు ఖాతాలో వేస్తున్నారు. నా భార్యకు గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం ప్రైవేటు ఆస్పత్రిలో చూపిస్తే రూ.50 వేలు అడిగారు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీలో ఆపరేషన్ చేసి తిరిగి ప్రభుత్వమే రెండు దఫాలుగా రూ.నాలుగువేలు చొప్పున రూ.8 వేలు నేరుగా బ్యాంకు ఖాతాలో వేసింది. సచివాలయాల సేవలు కూడా బాగున్నాయి. మళ్లీ ఈ ప్రభుత్వం వస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. - **మాకిరెడ్డి సత్తిబాబు,** రైతు, అమలాపురం, నర్సీపట్నం మండలం

ప్రభుత్వం మారాలి



పెరిగిన నిత్యావసర ధరలు, కరెంటు బిల్లులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. జనానికి డబ్బులు వేయడమే కాదు. అభివృద్ధి కూడా ఉండాలి. కూలి డబ్బులతో బతకడమే కష్టంగా ఉంటుంది. ప్రభుత్వం మారాలి. లేకపోతే వచ్చే రోజుల్లో కుర్రాళ్లకు భవిష్యత్తు ఉండదు.

- **మొగసాల జగన్నాథరావు,** వ్యవసాయ కూలి, సత్యవరం, పాయకరావుపేట మండలం

వరికి గిట్టుబాటు ధర లేదు



గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగిపోయాయి. అందుకు తగ్గ ఆదాయం లభించడం లేదు. ఏటా పెరుగుతున్న పెట్టుబడులతో వ్యవసాయం కష్టమవుతుంది. ఆరుగాలం కష్టపడి పండించిన వరికి గిట్టుబాటు ధర లేదు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కంటే అన్ని ధరలు అదుపులో ఉంచి, ఆదాయం పెంపు మార్గాలు చూడాలి. ఈసారి ప్రభుత్వం మారాలని మనోగతం.

- **పైల పద్మ,** మహిళా రైతు, పెందుర్తి

రాష్ట్రాన్ని బాగుపరిచే పార్టీకే నా ఓటు



రాష్ట్రంలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక యువత నిరాశలో ఉన్నారు. అన్నిరకాల నిత్యావసర సరకుల ధరలు పెరిగిపోయి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును బాగుపరిచి ప్రజలకు మంచి పాలన అందించే పార్టీకే నా ఓటు వేస్తాను.

- **దంగేటి మహలక్ష్మి,** పాయకరావుపేట

ఈసారి వైసీపీకే ఓటు



నా కుమారుడు ప్రస్తుతం బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పాలిటెక్నికలో ఏడాదికి రూ.30 వేలు చొప్పున మూడేళ్లకు మొత్తం రూ.90 వేలు ప్రభుత్వం చెల్లించింది. నా భార్యకు చేయూత పథకం కింద ఏడాదికి రూ.18,750 ప్రభుత్వం ఇచ్చింది. నాకు మంచి చేసిన వైసీపీకి ఈసారి ఓటు వేయాలనుకుంటున్నాను. - **బి.తవిటినాయుడు,** చిరువ్యాపారి, పరవాడ

ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలి



ప్రభుత్వాలు ఏవైనా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు ఉండాలి. సంక్షేమ పథకాలు అవసరమే కానీ, ప్రజలను మరీ సోమరులుగా మార్చే విధంగా ఉండకూడదు. గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సరఫరా చేయాలి. గ్రామాల్లో రోగాలు ప్రబలకుండా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యాహక్కు చట్టం పక్కాగా అమలుచేయాలి. నైపుణ్యం కలిగిన నిరుపేద యువత ఉన్నత చదువులకు ప్రభుత్వం ఉచిత ఏర్పాట్లు చేయాలి. అటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటారు. - **గొర్లి రామకృష్ణ,** లగిశెట్టిపాలెం, అరిపాక శివారు, సబ్బవరం మండలం

అప్పులు తప్ప అభివృద్ధి లేదు



గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు. సంక్షేమ పథకాల అమలు పేరుతో ప్రభుత్వ ఆస్తులను ఇష్టానుసారంగా తాకట్టు పెట్టడంతో పాటు ప్రజల నెత్తిన అప్పుల భారం మోపారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక బడింది. నిత్యావసర ధరలతో పాటు ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి. మేనిఫెస్టోలో మద్యాన్ని నిషేధిస్తామన్నారు. మద్యం ధరలు పెంచి సామాన్యుల పొట్టకొట్టారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలోను ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈసారి కూటమికే నా మద్దతు ఉంటుంది. - **కె.సన్యాసిరావు,** కార్మికుడు, అగనంపూడి